సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
www.mudranews.in
హైదరాబాద్
శనివారం, 05.09.2026
www.mudranews.in | @mudranews
సంపుటి:13 సంచిక: 306
పేజీలు: 08 వెల: రూ. 5

## భారత్ ఎప్పుడో హెచ్చరించింది
### మేమే వినలేదు..



- ఆర్థికంగా అతిగా ఆధారపడటంపై బెల్జియం ప్రధాని వ్యాఖ్యలు..
- చైనాకు బెల్జియం ప్రధాని షాక్..
- భారత్‌ను బెల్జియం అత్యంత ముఖ్యమైన, విశ్వసనీయ భాగస్వామిగా ప్రకటన

02

# వైఎస్ వర్గమే టార్గెట్?
## గాంధీభవన్‌లో సస్పెన్షన్ ప్రకంపనలు!
## తెలంగాణ కాంగ్రెస్‌లో ఏం జరుగుతోంది

- సీనియర్ లీడర్లపైనే వేటు ఎందుకు?
- ఎన్నికలకు ముందు, ఆ తర్వాత మారిన పరిస్థితులు
- పార్టీపై పూర్తి పట్టు కోసమేనా?
- రేవంత్ నిర్ణయాలపై రాజకీయ వర్గాల్లో చర్చ
- చంద్రబాబు సలహాల ప్రచారం!
- కాంగ్రెస్‌లో వేటు వెనుక అసలు కథ ఇదేనా?
- అంతరరత పరిణామాలపై రాజకీయ చర్చ
- స్థానిక ఎన్నికల వేళ కాంగ్రెస్‌లో కలకలం!

**ముద్ర డెస్క్:**
తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత రాజకీయం తీవ్ర ఉత్కంఠకు దారితీస్తోంది. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉంటూ వచ్చిన సీనియర్ నాయకులపై వరుస క్రమశిక్షణ చర్యలు, వేటు వేయడం పార్టీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి పార్టీపై, ప్రభుత్వంపై పూర్తి ఆధిపత్యం సాధించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి వేస్తున్న వ్యూహాత్మక అడుగులే ఈ పరిణామాలకు ప్రధాన కారణమనే ప్రచారం పొలిటికల్ సర్కిల్స్‌లో ఊపందుకుంది.
ఎన్నికలకు ముందు పార్టీలోని అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగిన అధిష్ఠానం, అధికారంలోకి వచ్చాక మాత్రం వర్గపోరును నివారించే క్రమంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. కాంగ్రెస్ పాతకాపులు, వైఎస్ హయాం నుండి పార్టీలో పట్టున్న బలమైన నేతలను ఉద్దేశపూర్వకంగానే పక్కన పెడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ అంతర్గత మార్పుల వెనుక పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి రాజకీయ సలహాలు, వ్యూహాలు ఉన్నాయనే ఊహాగానాలు సైతం విపక్ష వర్గాల నుండి బలంగా ప్రచారంలోకి వస్తున్నాయి. అయితే ఈ ప్రచారాన్ని కాంగ్రెస్ నాయకత్వం తీవ్రంగా ఖండిస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని క్షేత్రస్థాయిలో మిగతా 02లో



## కాంగ్రెస్‌కు అవకాశం
### కేసీఆర్ దూరం.. కాంగ్రెస్‌కు కలిసి వస్తుందా?

- కేసీఆర్.. సీఎం అయితేనే అసెంబ్లీకి వస్తారా?
- కేటీఆర్ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త దుమారం
- ప్రతిపక్ష నేతగా సభకు రాకపోవడంపై పెరుగుతున్న విమర్శలు
- బీఆర్ఎస్‌కు అస్త్రంగా మారిన కేసీఆర్ గైర్హాజరీ..



**ముద్ర డెస్క్:**
తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ గైర్హాజరీ అంశం హాట్‌టాపిక్‌గా మారింది. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన ప్రతిసారీ కేసీఆర్ సభకు వస్తారా? రారా? అన్న ఉత్కంఠ కొనసాగుతుండగా.. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఈ వ్యవహారాన్ని మరింత రాజకీయంగా రగిలించాయి. 'కేసీఆర్ మళ్లీ అసెంబ్లీలో అడుగుపెడితే ముఖ్యమంత్రిగానే వస్తారు' అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధానికి కొత్త ఇంధనం పోశాయి.
2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడం, గవర్నర్ ప్రసంగం వంటి సందర్భాల్లో మినహా అసెంబ్లీకి పెద్దగా హాజరు కాలేదు. ప్రధాన ప్రతిపక్ష నేతగా సభలో ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయంలో ఆయన గైర్హాజరు కావడంపై కాంగ్రెస్ నేతలు తరచూ విమర్శలు చేస్తున్నారు.

**'సీఎంగానే వస్తారు'.. ఎందుకు?**
కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదన్న ప్రశ్నకు బీఆర్ఎస్ తరపున పలు కారణాలు చెబుతున్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన ఉద్యమ నేతను సభలో అవమానించడమే కాంగ్రెస్ లక్ష్యమని, అలాంటి వాతావరణంలో ఆయన అసెంబ్లీకి వెళ్లాల్సిన అవసరం లేదని పార్టీ నేతలు అంటున్నారు. కేసీఆర్ తరపున కేటీఆర్, హరీశ్‌రావు వంటి సీనియర్ నేతలు సభలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని చెబుతున్నారు.
అయితే 'ముఖ్యమంత్రిగానే తిరిగి వస్తారు' అనే కేటీఆర్ వ్యాఖ్య ఇప్పుడు బీఆర్ఎస్ వాదనకే కొత్త ప్రశ్నలు తెచ్చింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి రావడం కంటే.. సీఎం పదవి వచ్చినప్పుడే సభలో అడుగుపెడతారా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మిగతా 02లో

## ముగిసిన నిరీక్షణ
### త్వరలోనే బిగ్ అప్‌డేట్.. వేచి చూడండి!



- కొండా సురేఖ కీలక ప్రకటనకు సిద్ధం
- వైసీపీలో చేరుతుందంటూ ప్రచారం
- తెలంగాణ కాంగ్రెస్‌లో మళ్లీ హాట్ టాపిక్

02

## క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు
03
### ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించదు

- అధిష్ఠానం పెద్దలను కలిసి ఆవేదన వ్యక్తం చేయొచ్చు
- సీఎంకు ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం లేదు
- కొండా వివాదంపై మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు



### కొండాకు బీఆర్ఎస్‌లోకి
02
## నో ఎంట్రీ

- తెలంగాణ భవన్ గేటు కూడా తాకనివ్వం
- రేవంత్‌ను సీఎం పదవి నుంచి దించాలి
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు



### ఏపీలో వార్డుల పునర్విభజనకు
02
## షెడ్యూల్

- మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డుల డీలిమిటేషన్
- 5 నుంచి అభ్యంతరాల స్వీకరణ
- 14న ఏపీ గెజిట్‌లో పునర్విభజన వివరాలు



## మహామంత్రం జపిస్తూ
### ప్రాణాలతో బయటపడ్డ నేపాల్ కార్మికుడు..
02

- 9 రోజులు తర్వాత టన్నెల్ నుంచి సురక్షితంగా కార్మికుడు
- స్వీయ అనుభవాలు చెప్పిన సంజయ్ షా



## సీబీఐ సోదాలు
### డిజిటల్ అరెస్ట్ కేసులపై పరిశోధన
02

- మూడు కేసుల్లో రూ.42.36 కోట్ల దోపిడీ
- దేశవ్యాప్తంగా 89 ప్రాంతాల్లో సోదాలు
- ముగ్గురు నిందితుల అరెస్ట్

## వరంగల్ – కరీంనగర్
### 68 కి.మీ. గ్రీన్ ఫీల్డ్ హైవే సిద్ధం
02

- నేటి నుంచి ట్రయల్ రన్
- ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభానికి యత్నాలు
- 45 నిమిషాల్లోనే రెండు నగరాల మధ్య ప్రయాణం



### ఇదీ AI ముద్ర



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 05.09.2026
www.mudranews.in | @mudranews



## గోజీ బెర్రీల్లో యాంటీ ఆక్సిడెంట్లు



గోజీ బెర్రీల్లో విటమిన్ ఏ, విటమిన్ సీతో పాటు యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.

# భారత్ ఎప్పుడో హెచ్చరించింది మేము వినలేదు..

**ముద్ర ఢిల్లీ :**
బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ చైనా గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనాపై ఆర్థికంగా అతిగా ఆధారపడతటం వల్ల యూరప్ ఇప్పుడు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటోందని అన్నారు. ఈ ప్రమాదాన్ని ముందుగానే భారత్ గుర్తించి యూరప్‌ను హెచ్చరించినప్పటికీ, అప్పట్లో తాము దీనిని పట్టించుకోలేదని వ్యాఖ్యానించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత్‌కు వచ్చిన బెల్జియం ప్రధాని డివెవర్, ఢిల్లీలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (CII) కార్యక్రమంలో శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేశారు.



చౌక విదేశీ వస్తువులు తమ మార్కెట్లను ముంచెత్తడాన్ని యూరప్ చాలా కాలంగా అనుమతించిందని, దీంతో స్థానిక పరిశ్రములు కుంటుపడ్డాయని, అదే సమయంలో కీలక వస్తువులు, సరఫరా కోసం యూరప్ ఇతర దేశాలపై మరింతగా ఆధారపడాల్సి వచ్చిందని చెప్పారు. అయితే, బెల్జియం ప్రధాని చైనా పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ, పెరుగుతున్న చైనా ఆర్థిక ప్రభావం, యూరప్ మార్కెట్‌లో చౌకైన చైనా వస్తువుల గురించి భావించవచ్చు.
యూరప్ కన్నా ముందుగానే భారత్ ఈ సమస్య గురించి హెచ్చరించిందని, కానీ ఆ సమయంలో మేము వినలేదని ఒప్పుకున్నారు. అతిగా ఆధారపడటం చివరకు రాజకీయ ఒత్తిడికి ఆయుధంగా మారే ప్రమాదం ఉందని బెల్జియం ప్రధాని అన్నారు. భారత ప్రధాని మోడీ చాలా కాలం క్రితమే ఈ మాట చెప్పారని గుర్తుచేసుకున్నారు. భౌగోళిక–రాజకీయ అనిశ్చితి పెరుగుతున్న తరుణంలో భారత్‌ను బెల్జియం అత్యంత ముఖ్యమైన, విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందని డి వెవర్ చెప్పారు. మా జాబితాలో భారత్ నంబర్–1 అని, భారత్ లిస్టులో లేకపోతే ఒక ప్రాథమిక విషయాన్ని కోల్పోయినట్లే అవుతుందని ఆయన అన్నారు. భారత్–బెల్జియం సంబంధాలను ఆర్థిక, రాజకీయ, వ్యూహాత్మక రంగాల్లో "మరో స్థాయికి" తీసుకెళ్లాలని తమ దేశం కోరుకుంటోందని ఆయన తెలిపారు.

## కొండాకు బీఆర్ఎస్‌లోకి

# నో ఎంట్రీ





**ముద్ర హైదరాబాద్ :**
కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులుగా ప్రజలను ద్రోహం, మోసం చేస్తోందని, ఆ పార్టీ తీవ్ర అంతర్గత సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో ప్రస్తుతం గోదావరి, కృష్ణా నదుల్లో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, కృష్ణా నదిలో మన నీటి హక్కులను కాపాడుకోవాల్సి ఉందన్నారు. కొండా సురేఖ, కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ సీఎం రేవంత్ రెడ్డిపైనే చర్యలు తీసుకోవాలని, అసలు రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కొండా సురేఖ తమకు టచ్‌లో లేరని, సుస్మిత వ్యాఖ్యల వెనుక ఉన్న ఒక అవినీతి అనకొండ ఉందని వ్యాఖ్యానించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో జరిగిన రైడ్‌పై ఈడీ ఎందుకు స్పష్టమైన ప్రకటన చేయలేదని ప్రశ్నించారు.
సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ మంత్రులకు ఏపీ సీఎం చంద్రబాబు దీవెనలు ఉన్నాయని, పొంగులేటికి అసలు రాజకీయ ఓనమాలు తెలియవని జగదీష్ రెడ్డి అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా కేసులు వేసింది బీఆర్ఎస్ పార్టీయేనని గుర్తుచేశారు. శాసనసభ ఎథిక్స్ కమిటీకి నిజాయితీ ఉండాలని, అమ్ముడుపోయిన ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలపై ఆ కమిటీ సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.
ఇతర పార్టీల నాయకుల చేరికలపై మాట్లాడుతూ.. కొండా సురేఖను బీఆర్ఎస్ పార్టీలోకి రానివ్వబోమని, తెలంగాణ భవన్ గేటు కూడా తాకనివ్వమని స్పష్టం చేశారు. అలాగే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అప్లికేషన్ పెట్టుకున్నా పార్టీలోకి తీసుకోమని, గతంలో ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డిలు రావాలనుకున్నా బీఆర్ఎస్ తీసుకోలేదని వెల్లడించారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే ఆయన డబ్బులకు అమ్ముడుపోయినట్టేనని పేర్కొన్నారు.
పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలలో వారి క్యారెక్టర్ ఆధారంగా ఒకరిద్దరిని తప్ప ఎవరినీ తిరిగి చేర్చుకోమని, ప్రస్తుతం పార్టీ మారిన ఇద్దరు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల నాటికి పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరగకపోయినా, రెండు తెలుగు రాష్ట్రాల్లో డీ–లిమిటేషన్ కచ్చితంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఏపీలో చంద్రబాబుపై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైందని, డీ–లిమిటేషన్ జరిగితే ఆ ప్రజా వ్యతిరేకత నుంచి బయటపడవచ్చని చంద్రబాబు భావిస్తున్నారని వ్యాఖ్యానించారు.

# వరంగల్ – కరీంనగర్

**ముద్ర , కరీంనగర్:**
వరంగల్ కరీంనగర్ జిల్లాల ప్రజల ప్రయాణ కష్టాలు త్వరలో పూర్తిగా తొలగిపోనున్నాయి. హన్మకొండ నుంచి కరీంనగర్ వరకు అత్యాధునిక హంగులతో నిర్మించిన గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఈ నూతన హైవే అందుబాటులోకి వస్తే రెండు నగరాల మధ్య దూరం ఐదు కిలోమీటర్లు తగ్గనుంది. గతంలో ఉన్న 72 కిలోమీటర్ల దూరం ఇప్పుడు 68 కిలోమీటర్లకు పడిపోయింది. దీని వల్ల ప్రయాణ సమయం భారీగా తగ్గి కార్లలో వెళ్లేవారు కేవలం 45 నిమిషాల నుంచి గంటలోపే గమ్యస్థానానికి చేరుకోవచ్చు. గంటకు వంద కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా ఈ రోడ్డును తీర్చిదిద్దారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు ఈ నెల ఐదో తేదీ నుంచి ఈ మార్గంలో ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. ట్రాఫిక్ మళ్లింపులో ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలను గుర్తించి సరిదిద్దేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయి. అక్టోబర్ నెలలో ఈ రహదారిని అధికారికంగా ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయ.




**హైవే ప్రత్యేకతలు, ఆధునిక సదుపాయాలు**
ఈ సరికొత్త రహదారి నిర్మాణంలో ప్రయాణికుల భద్రతకు మరియు సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. నిఘా కోసం ప్రతి కిలోమీటరుకు రెండు అత్యాధునిక కెమెరాలను ఏర్పాటు చేసి 24 గంటల పాటు రియల్ టైమ్ మానిటరింగ్ నిర్వహించనున్నారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు వద్ద ప్రత్యేకంగా టోల్ ప్లాజాను ఏర్పాటు చేసి అక్కడే కంట్రోల్ రూమ్ ద్వారా వాహనాల రాకపోకలను పర్యవేక్షిస్తారు. రాత్రి వేళల్లో ఎదురుగా వచ్చే వాహనాల హెడ్ లైట్ కాంతి డ్రైవర్ల కళ్లపై పడకుండా రోడ్డు మధ్యలో ప్రత్యేక మీడియన్లను నిర్మించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీరు పొలాలను ముంచెత్తకుండా రోడ్డు కోతకు గురికాకుండా ఉండేలా రాష్ట్రంలోనే తొలిసారిగా భూగర్భంలో నీరు ఇంకే భారీ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయడం విశేషం. అక్టోబర్ ఒకటి నుంచి ఈ మార్గంలో ప్రయాణించే వాహనాలకు టోల్ చార్జీలు వసూలు చేయనున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ నిరంతర పర్యవేక్షణతో కేవలం మూడేళ్ల వ్యవధిలోనే ఈ పనులు పూర్తి కావడం గమనార్హం.

**ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం**
హన్మకొండ నుంచి కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు వరకు ఈ రోడ్డు నిర్మాణం చాలా వరకు పూర్తయింది. ప్రస్తుతం మానకొండూరు సమీపంలోని ఖాదర్ గూడెం వరకు మాత్రమే వాహనాల రాకపోకలకు అనుమతి ఇస్తున్నారు. మానకొండూరు నుంచి దుర్శేడు వరకు మిగిలి ఉన్న పనులను కూడా అధికారులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నారు. పనులన్నీ పూర్తిగా ముగిసిన తర్వాత దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ గ్రీన్ ఫీల్డ్ హైవేను ప్రారంభించనున్నారు. జగిత్యాల నుంచి ఖమ్మం వరకు చేపట్టిన ఈ బృహత్ ప్రాజెక్టులో భాగంగా వరంగల్ కరీంనగర్ ప్యాకేజీ పనులను సుమారు రెండు వేల నాలుగు వందల ఎనభై ఆరు కోట్ల రూపాయలతో పూర్తి చేశారు. ఈ మార్గం పూర్తిగా అందుబాటులోకి వస్తే రెండు జిల్లాల మధ్య వ్యాపార వాణిజ్య సంబంధాలు మరింత బలపడతాయి. రోడ్డు ప్రమాదాలు తగ్గి ప్రయాణం సురక్షితంగా మారుతుందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

# కాంగ్రెస్‌కు అవకాశం




(మొదటి పేజీ తరువాయి)

**ప్రజా సమస్యలపై పోరాటం ఎక్కడ?**
ప్రతిపక్ష నేత బాధ్యత కేవలం పదవికి సంబంధించిన గౌరవం కాదు. రైతుల సమస్యలు, రుణమాఫీ, నిరుద్యోగం, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ హామీల అమలు వంటి అంశాలపై అధికార పక్షాన్ని ప్రశ్నించేందుకు అసెంబ్లీ కీలక వేదిక. అలాంటి వేదికకు ప్రధాన ప్రతిపక్ష నేత దూరంగా ఉండటం ప్రజల్లో ఎలాంటి సంకేతాలు పంపుతుందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.
గతంలో అధికార పక్షాలపై తీవ్రంగా పోరాడిన ప్రతిపక్ష నాయకులు సభనే తమ రాజకీయ పోరాటానికి ప్రధాన వేదికగా ఉపయోగించుకున్నారు. కానీ కేసీఆర్ విషయంలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కేసీఆర్ స్వయంగా ఎలాంటి శపథం చేయకుండానే కేటీఆర్ చేసిన వ్యాఖ్య ప్రాధాన్యం సంతరించుకుంది.

**కాంగ్రెస్‌కు దొరికిన రాజకీయ అస్త్రం**
కేసీఆర్ గైర్హాజరీపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలుమార్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఫామ్‌హౌస్‌కే పరిమితమై ప్రజా సమస్యలకు దూరంగా ఉన్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పుడు కేటీఆర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉంది. 'ప్రజా సమస్యల కోసం అసెంబ్లీకి రాని నేతకు సీఎం కుర్చీ మాత్రమే కావాలా?' అనే ప్రచారాన్ని కాంగ్రెస్ ముందుకు తీసుకెళ్తే బీఆర్ఎస్‌కు దాన్ని తిప్పికొట్టడం సవాలుగా మారే అవకాశం ఉంది.

**క్యాడర్‌ను మెప్పిస్తుందా?**
బీఆర్ఎస్ శ్రేణులకు మాత్రం కేసీఆర్ వైఖరిపై భిన్నమైన అభిప్రాయం ఉంది. అసెంబ్లీలో ఆయనను అవమానించడమే కాంగ్రెస్ లక్ష్యమని, అందుకే సభకు దూరంగా ఉంటున్నారని పార్టీ నేతలు వాదిస్తున్నారు. అయితే ఈ వివరణ తటస్థ ఓటర్లను, క్షేత్ర స్థాయి ప్రజలను ఎంతవరకు ఒప్పిస్తుందన్నది కీలకం. 'సీఎంగానే వస్తారు' అనే నినాదం బీఆర్ఎస్ క్యాడర్‌లో ఉత్సాహం నింపుతుందా? లేక ప్రజల్లో అధికారంపై ఆసక్తి తప్ప ప్రజా సమస్యలపై ఆసక్తి లేదనే భావనను కలిగిస్తుందా? అన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో అసలు ప్రశ్నగా మారింది. కేసీఆర్ అసెంబ్లీ గైర్హాజరికి కేటీఆర్ వ్యాఖ్యలు కొత్త రాజకీయ అర్థాలను తీసుకొచ్చాయి. ఈ అంశాన్ని కాంగ్రెస్ ఎంతవరకు రాజకీయంగా ఉపయోగించుకుంటుంది? బీఆర్ఎస్ దాన్ని ఎలా ఎదుర్కొంటుంది? అన్నది రాబోయే రోజుల్లో ఆసక్తికరంగా మారనుంది.

# సీబీఐ దేశ వ్యాప్త సోదాలు

**ముద్ర, డెస్క్:**
దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్న డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరగాళ్లపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (CBI) భారీ స్థాయి ఆపరేషన్ చేపట్టింది. ఆపరేషన్ చక్ర–VIలో భాగంగా 20 రాష్ట్రాల్లోని 89 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఈ క్రమంలో ముగ్గురు కీలక నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు పెద్ద ఎత్తున ఆధారాలను స్వాధీనం చేసుకుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సైబర్ నేరగాళ్లు, వారి నెట్‌వర్క్‌పై సీబీఐ ఈ కఠిన చర్యలు చేపట్టింది. పోలీసులు, ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ బాధితులను నెలల తరబడి ఆన్‌లైన్ ద్వారా భయభ్రాంతులకు గురిచేసి డిజిటల్ అరెస్ట్ చేసిన మూడు ప్రధాన కేసులను సీబీఐ విచారిస్తోంది. ఈ మూడు ఘటనల్లో బాధితులను నెల నుండి మూడు నెలల పాటు డిజిటల్ అరెస్ట్‌లో ఉంచి ఏకంగా రూ.42.36 కోట్లు కాజేసినట్లు తేలింది. బిట్స్ పిలానీకి చెందిన ఒక బాధితుడిని మూడు నెలల పాటు డిజిటల్ అరెస్ట్ చేసి రూ.7.67 కోట్లు దోచుకున్నారు. గుజరాత్‌లో ఒక వ్యక్తిని మూడు నెలల పాటు బెదిరించి రూ.19.24 కోట్లు కాజేశారు. కర్ణాటకలో ఒక బాధితుడిని నెల రోజుల పాటు భయాందోళనకు గురిచేసి రూ.15.45 కోట్లు వసూలు చేశారు.
దోపిడీకి గురైన డబ్బు ఎక్కడికి మళ్లింది? దీని వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు అనే దాన్ని వెలికితీసేందుకు 20 రాష్ట్రాల్లో సీబీఐ విస్తృత సోదాలు నిర్వహించింది. బ్యాంక్ ఖాతాలు, ఆన్‌లైన్ డేటాను సాంకేతికంగా విశ్లేషించి ఈ దాడులు చేపట్టారు. ఈ సోదాల్లో ముఖ్యమైన బ్యాంకింగ్ పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఇతర ఆధారాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మనీ లాండరింగ్, డబ్బు మళ్లింపులో భాగస్వామ్యమున్న ముగ్గురు నిందితులను సీబీఐ అరెస్ట్ చేసింది. హర్యానాకు చెందిన ఆకాష్ అనే వ్యక్తి తన బ్యాంక్ ఖాతాలోకి రూ. 1.95 కోట్లు జమ చేయించుకుని, అదే రోజు ఇతర ఖాతాలకు మళ్లించాడు. కోల్‌కతాకు చెందిన రాజా కర్మాకర్ తన సంస్థ ఖాతాలోకి రూ.1.5 కోట్లు పొందినట్లు గుర్తించారు. అలాగే జ్యోతి రాణి అనే మహిళ తన ఖాతాలోకి వచ్చిన డబ్బులో కొంత భాగాన్ని నగదు రూపంలో విత్‌డ్రా చేసి, మిగతా మొత్తాన్ని వేరే ఖాతాలకు బదిలీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి మిగతా నేరస్థులను పట్టుకోవడానికి సీబీఐ విచారణను వేగవంతం చేసింది.

# ముగిసిన నిరీక్షణ

**ముద్ర హైదరాబాద్ :**
తెలంగాణ కాంగ్రెస్‌లో గత రెండు, మూడు రోజులుగా చోటుచేసుకుంటున్న పరిణామాలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి. మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు లేఖ పంపించారు. సీఎం నిర్ణయం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇకపై కొండా సురేఖ మంత్రిగా కొనసాగరని నోటిఫికేషన్‌లో పేర్కొంది.
తనను మంత్రి పదవి నుంచి తొలగించడంపై మాజీ మంత్రి కొండా సురేఖ మరోసారి స్పందించారు. సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా తన రాజకీయ భవిష్యత్‌పై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 'ఇక నిరీక్షణ ముగిసింది' అంటూ తాజా సోషల్ మీడియా పోస్టులో కొండా సురేఖ పేర్కొన్నారు. అంతేకాకుండా అతి త్వరలోనే కీలక నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు వెల్లడించారు. దీంతో కొండా తదుపరి నిర్ణయం ఏమిటన్న దానిపై తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కొండా సురేఖ త్వరలో ప్రకటించనున్న కీలక నిర్ణయం ఏంటి?.. ఆమె రాజకీయంగా ఎలాంటి అడుగు వేయబోతున్నారు?.. అనే అంశాలపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. అయితే జగన్ తో సంప్రదింపులు జరిపిందని.. తెలంగాణలో వైసీపీ పార్టీని లీడ్ చేయడానికి ఆ పార్టీలో చేరబోతున్నట్టుగా ప్రచారం సాగుతోంది. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

# 'మహామంత్రం' జపిస్తూ

**ముద్ర, నేషనల్ డెస్క్:**
నేపాల్ వరదలు వేయి మందికి పైగా ప్రజల ప్రాణాలను తీశాయి. ఇప్పటికీ రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి. అక్కడక్కడ కొందరు అద్భుతంగా బయటపడుతున్నారు. 9 రోజుల తర్వాత టన్నెల్‌లో చిక్కుకున్న ఇద్దరు హైడ్రో పవర్ కార్మికులు సజీవంగా బయటపడ్డారు. 30 ఏళ్ల సంజయ్ షా వరదలు సంభవించిన నాటి నుంచి టన్నెల్‌లో ఆహారం, నీరు లేకుండా సజీవంగా ఉండటం చూసి అంతా ఆశ్చర్యపోతున్నారు.
''ప్రమాదంలో చిక్కుకున్నప్పటి నుంచి తాము మహామంత్రాన్ని జపిస్తూ దేవుడిని ప్రార్థించాము'' అని చెప్పారు. శుక్రవారం రక్షణ సిబ్బంది బురదతో నిండిన ఒక మార్గం ద్వారా సంజయ్ షానున బయటకు తీసుకువస్తున్న దృశ్యాలను నేపాల్ ఇంధన మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. బయటకు వచ్చిన తర్వాత హెలికాప్టర్ ద్వారా ఆయనను ఆస్పత్రికి తరలించారు. రెండో వ్యక్తిని కూడా రెస్క్యూ సిబ్బంది కాపాడింది. ప్రాణాలతో బయటపడిన ఇద్దరు వ్యక్తులు కూడా నేపాల్‌కు చెందినవారే. ఆగస్టు 26న చైనా–నేపాల్ సరిహద్దుల్లోని పర్వత ప్రాంతాల్లో భారీ కొండచరియలు కూలిపోవడంతో ఒక్కసారిగా భోటేకోశి, త్రిశూలి నదులకు వరదలు సంభవించాయి. ఈ వరదల్లో నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామాలు తుడిచిపెట్టుకుపోయాయి. 1,280 మంది మరణించగా, 5,500 మందికి పైగా గల్లంతయ్యారు.
ఆ సమయంలో ఎగువ త్రిశూలి–3ఏ హైడ్రో పవర్ ప్రాజెక్టులో మెకానికల్ ఫోర్‌మన్‌గా పనిచేస్తున్న సంజయ్ షా టన్నెల్‌లో 170 మీటర్ల లోతులో చిక్కుకుపోయాడు. ప్రమాద హెచ్చరికలు వచ్చిన వెంటనే తాము సురక్షితంగా బయటకు రావడానికి ప్రయత్నించామని, తన సహచరుల్ని వదిలి ఒంటరిగా పారిపోవాలని తనకు అనిపించలేదని చెప్పారు. ఒక్కసారిగా నీరు వేగంగా రావడంతో బయటకు వెళ్లే అన్ని మార్గాలు మూసుకుపోయాయని తెలిపారు. 9 రోజుల తర్వాత సురక్షితంగా బయటపడటంపై సంతోషం వ్యక్తం చేస్తూ, ఇది తనకు పునర్జన్మ అని చెప్పారు.

**టన్నెల్‌లో ఆక్సిజన్ ఉండటంతో..**
రెస్క్యూ ఆపరేషన్ చేసిన నిపుణుల ప్రకారం.. సుమారు 4.5 కిలోమీటర్ల పొడవైన టన్నెల్‌లో స్థిరమైన గాలి, ఆక్సిజన్ ఉండటం వల్లే వారు శ్వాసించవచ్చని భావిస్తున్నారు. నేపాల్ రక్షక సిబ్బందికి భారత్, చైనా, దక్షిణ కొరియాకు చెందిన నిపుణులు కూడా సహాయం అందిస్తున్నారు. హైడ్రోపవర్ టన్నెల్స్‌లో చిక్కుకుపోయి ఉంటారని భావిస్తున్న ఇతర కార్మికుల కోసం గాలింపు కొనసాగుతోంది.

# వైఎస్ వర్గమే టార్గెట్?

(మొదటి పేజీ తరువాయి)

మరింత బలోపేతం చేయడమే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేస్తోంది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ఇవి కేవలం ముందస్తు సన్నాహకాల్లో భాగమే తప్ప ఏకపక్ష వేటు కాదని పార్టీ వర్గాలు సమర్థించుకుంటున్నాయి. అంతర్గత పరిణామాలు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పాత తరం నేతలకు, సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త నాయకత్వ శైలికి నడుమ స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తోంది. గతంలో వైఎస్సార్ మార్క్ రాజకీయాలతో ఎదిగిన పలువురు సీనియర్లకు ప్రాధాన్యత తగ్గడం, కీలక నేతలను సస్పెండ్ చేయడం ద్వారా పార్టీలోని అసమ్మతి వర్గానికి రేవంత్ రెడ్డి పరోక్షంగా బలమైన సంకేతాలు పంపినట్లయింది. ప్రచారంలో ఉన్న బాబు సలహాల అంశం కేవలం రాజకీయ విమర్శలే అయినప్పటికీ, రాబోయే స్థానిక పోరులో పార్టీపై సంపూర్ణ పట్టు సాధించి, తనకు పూర్తి విధేయులుగా ఉండే క్యాడర్‌ను సిద్ధం చేసుకునే క్రమంలోనే అధిష్ఠానం ఈ తరహా కఠిన చర్యలకు శ్రీకారం చుట్టిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# వార్డుల పునర్విభజనకు షెడ్యూల్

**ముద్ర అమరావతి :**
ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డుల పునర్విభజనకు పురపాలక శాఖ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ డైరెక్టర్ సంబంధిత కార్పొరేషన్లకు ఆదేశాలు జారీ చేశారు. వార్డుల డిలిమిటేషన్‌కు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపించాలని సూచించారు. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి, కడప, ఏలూరు, అనంతపురం, ఒంగోలు, చిత్తూరు, మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్లకు ఈ ఆదేశాలు వర్తించనున్నాయి. కార్పొరేషన్ల నుంచి అంది న వార్డుల పునర్విభజన ప్రతిపాదనలపై ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించేందుకు కూడా షెడ్యూల్‌లో అవకాశం కల్పించారు. 5 నుంచి 11వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం సెప్టెంబర్ 13న డిలిమిటేషన్ చేసిన వార్డులను ప్రకటించనున్నారు. అనంతరం సెప్టెంబర్ 14న ఏపీ గెజిట్‌లో వార్డుల పునర్విభజన వివరాలను ప్రచురించనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డుల పునర్విభజనకు సంబంధించిన తదుపరి చర్యలు కొనసాగనున్నాయి.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 5.09.2026
www.mudranews.in | @mudranews



## గోజీ బెర్రీలు: చర్మానికి మేలు

వీటిలోని పోషకాలు చర్మ ఆరోగ్యానికి సహాయపడటంతో పాటు చర్మం కాంతివంతంగా కని పించేందుకు తోడ్పడతాయి.



## జిట్ట బాలకృష్ణారెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళి



**ముద్ర, భువనగిరి:** యువజన సంఘాల నిర్మాణం, సామాజిక సేవ, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన జిట్ట బాలకృష్ణారెడ్డి వర్ధంతి సందర్భంగా కొండ కృష్ణ, గుండ్లపల్లి బంగారు, గుండ్లపల్లి శాంతి స్వరూప్, నర్సింగ్ వెంకన్న గౌడ్, గణముల కోటేష్, బచ్చలకూరి మధు, అజయ్, విజయ్ చక్రవర్తి నివాళులు అర్పించారు. మూసీ నది పరిరక్షణ కోసం పాదయాత్ర నిర్వహించడంతో పాటు, తన సొంత ఖర్చుతో వందకు పైగా గ్రామాల్లో మంచినీటి వాటర్ ట్యాంకులు నిర్మించిన ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. జిట్ట బాలకృష్ణారెడ్డి 2024 సెప్టెంబర్ 6న బ్రెయిన్ ఇన్ఫెక్షన్ తో 52 ఏళ్ల వయసులో మృతి చెందారు. ఆయన ఆశయాల సాధన కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు.



కొండ కృష్ణ
యువ తెలంగాణ పార్టీ
జిల్లా కార్యదర్శి నల్గొండ

## నిమిషాంబిక అమ్మవారికి చప్పన్ భోగ్

**- 56 రకాల మిఠాయిలు నైవేద్యం**



**ముద్ర, బోడుప్పల్:** మల్కాజ్గిరి మునిసిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పెంటారెడ్డి కాలనీలో వెంచేసివున్న నిమిషాంబిక అమ్మవారికి శ్రావణ మాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా చప్పన్ భోగ్ సమర్పించారు. అమ్మవారికి 56 రకాల ప్రత్యేక తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పించారు. అన్నపూర్ణగా సకల జీవరాశికి ఆహారాన్ని ప్రసాదించే అమ్మగా, లక్ష్మీ స్వరూపిణిగా ఐశ్వర్యాన్ని ప్రసాదించే తల్లిగా అమ్మవారు భక్తులకు దివ్య మంగళ దర్శనం కల్పించారు, చాలా మంది భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం మొక్కులు చెల్లించారు. ఆలయ కమిటీ భక్తులందరికీ శుక్రవారం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేసింది. ఆలయ చైర్మన్ కామరౌతు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శులు కె. అశోక్ కుమార్, సంగు శ్రీనివాస్, కోశాధికారి ఎన్. రమేష్ , రాష్ట్ర నకాష్ సంఘం ప్రధాన కార్యదర్శి కొరిచెర్ల శ్రీనివాస్ రావు ఆలయంలో ఉండి భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. నిమిషాంబిక ఆలయ ట్రస్ట్ ధర్మకర్తలు బి. హిమచందర్, వై. చంద్రశేఖర్, ఎస్. గౌరి శంకర్, డి. నర్సింగ్ రావు, ఎమ్. శ్రీనివాస్ రావు, ఎమ్. సాయి బాబా (శ్యామ్), డి. సతీష్, రామగిరి శ్రీకాంత్, ఎన్. శ్రీకాంత్, ఎన్ . రామకృష్ణ, ఎన్. మోహన్, డి. రామక్రిష్ణ, ఎన్. శ్రీధర్, వెంకట్ రాజారావు, కె. ప్రవీణ్ కుమార్, డి. నరేష్, వై. సత్యనారాయణ లు కూడా ఆలయ ప్రాంగణంలో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు చంద్రశేఖర్ శర్మ, అర్చకుడు ఉమకాంత్ శర్మ భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు.

## ఉద్యోగుల సమస్యల సాధనకై సెప్టెంబర్ 10న ఛలో హైదరాబాద్



**ముద్ర, హైదరాబాద్:** ఉద్యోగుల సమస్యల పరి ష్కారం కోసం టిజిఇజెఎసి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ సాధన సభకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి రావాలని టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 4న హైదరాబాద్ అబిడ్స్‌లోని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో చకినాల అనిల్ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ప్రకటించిన పీఆర్సీ, ఆరు పెండింగ్ డీఏల విడుదల, సీపీఎస్ రద్దు, హెల్త్ కార్డుల అమలు వంటి హామీలు ఇంకా నెరవేరలేదన్నారు. ఉపాధ్యాయులు, పెన్షనర్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి ఖాళీగా ఉన్న విద్యాశాఖాధికారుల పోస్టులను భర్తీ చేయాలని, 2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు.జీఓ 25ను సవరించి ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య పెంచాలని, బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ విడుదల చేయాలని, 2010కి ముందు నియామకమైన టీచర్లకు టెట్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, 317 జీఓతో నష్టపోయిన ఉపాధ్యాయులకు 190 జీఓ ఆధారంగా తాత్కాలిక బదిలీలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు పి.నాగిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నారాయణమ్మ, డి.శ్రీనివాస్, యం.లక్ష్మయ్య యాదవ్, బి.రాజు, రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగరావు, రావుల రమేష్, ఎస్.విజయ్, డి.రాజయ్య, ఎస్.కవిత పాల్గొన్నారు.

## అమెరికన్ క్రీడా వ్యవస్థపై సదస్సు




**ముద్ర, హైదరాబాద్,** సెప్టెంబర్ 4: తెలంగాణ ప్రభుత్వ యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (YIPESU) ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో "అమెరికన్ స్పోర్ట్స్ ఎకోసిస్టమ్"పై ఉన్నతస్థాయి సదస్సు, వర్క్ షాప్ నిర్వహించారు. NCAA మాజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కెవిన్ లెన్నన్ పాల్గొని అమెరికా కాలేజియేట్ క్రీడా వ్యవస్థ, పాలన, క్రీడాకారుల సంక్షేమం, స్కాలర్ షిప్ లు, ప్రతిభాభివృద్ధిపై తన అనుభవాలను పంచుకున్నారు. భారత్–అమెరికా క్రీడా వ్యవస్థల మధ్య సహకారం, క్రీడా శాస్త్రం, పరిశోధన, కోచింగ్, సాంకేతికత తదితర అంశాలపై చర్చ జరిగింది. కార్యక్రమానికి YIPESU వైస్ చాన్సలర్ డాక్టర్ కిశోర్ గోపీనాథన్ అధ్యక్షత వహించారు.

# పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవ్

**ఇష్టారాజ్యంగా మాట్లాడితే పార్టీ సహించదు**
**అధిష్ఠానం పెద్దలను కలిసి తమ ఆవేదన వ్యక్తం చేయొచ్చు.**
**ఏ కాంగ్రెస్ నాయకుడైనా హద్దులు దాటి మాట్లాడితే చర్యలు తప్పవు**
**సీఎం రేవంత్ రెడ్డికి ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం లేదు**
**కొండా సురేఖ వివాదంపై మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు**



**ముద్ర, హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్‌లో కొండా సురేఖ ఎపిసోడ్‌పై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తొలిసారిగా స్పందించారు. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడం బాధాకరమన్నారు. అయితే పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘించినప్పుడు ఇలాంటి చర్యలు తప్పవని ఏఐసీసీ స్పష్టం చేసిందని తెలిపారు. పార్టీలో ఏవైనా సమస్యలు ఉన్నా, అసంతృప్తి ఉన్నా వాటిని చర్చించేందుకు అనేక వేదికలు ఉన్నాయని చెప్పారు. అయితే పార్టీ అంతర్గత విషయాలను బహిరంగంగా మాట్లాడటం క్షమించరాని తప్పని పేర్కొన్నారు. ఎవరైనా బహిరంగంగా క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయనే సంకేతాన్ని ఏఐసీసీ ఇచ్చిందని మహేష్ గౌడ్ అన్నారు. కొండా సురేఖ తన కుమార్తె చేసిన వ్యాఖ్యలను ఖండించాల్సి ఉండేదని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అయితే ఆ వ్యాఖ్యలను ఖండించకపోవడాన్ని ఏఐసీసీ తీవ్రంగా పరిగణించిందని తెలిపారు. క్రమశిక్షణ సంఘం సమగ్ర నివేదిక ఆధారంగానే హైకమాండ్ చర్య తీసుకుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం లేదన్నారు. క్రమశిక్షణ సంఘం ఇచ్చిన నివేదికలో అన్ని అంశాలను కూలంకషంగా పొందుపరిచారని తెలిపారు.ప్రస్తుతం క్యాబినెట్ విస్తరణ ఇప్పుడు పెద్ద అంశం కాదని.. అసెంబ్లీ సమావేశాలు, అందులో జరగాల్సిన చర్చలే ఇప్పుడు తమకు కీలకమని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. అయితే క్రమశిక్షణ విషయంలో కులాలు, మతాలు, ప్రాంతాలు చూడలేమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను ఆదరించాల్సిన బాధ్యత ఉందని, భవిష్యత్తులో బీసీలకు మరింత పెద్దపీట వేయాలన్న ఆలోచన హైకమాండ్‌కు ఉందని పేర్కొన్నారు.

# 'తలకాయ ఉన్నోడు ఇంటర్ విద్యను తీసేయడు'..

రేవంత్ రెడ్డిపై కవిత హాట్ కామెంట్స్



**ముద్ర, హైదరాబాద్ :** తెలంగాణలో ఇంటర్మీడియట్ విద్యను ఎత్తివేసే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, ఇంటర్ విద్యను రద్దు చేయబోమని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఇంటర్ విద్య జేఏసీ ఆధ్వర్యంలో ఇవాళ హైదరాబాద్‌లో నిర్వహించిన 'సేవ్ ఇంటర్ ఎడ్యుకేషన్' సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఇంటర్మీడియట్ విద్యను రద్దు చేయడం వల్ల ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ఆడపిల్లలు ఉన్నత చదువులకు దూరమవుతారని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటర్మీడియేట్ విద్య ఎంతో బలంగా ఉందని దాని జోలికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. దేశానికే ఆదర్శం, సక్సెస్‌కు చిరునామా అయిన ఇంటర్ విద్యను రద్దు చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.మెడకాయ మీద తలకాయ ఉన్నవారు ఎవరైనా సరే ఎంతో బలమైన ఇంటర్మీడియట్ విద్యను రద్దు చేయాలని అనుకోరని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనలు చూస్తుంటే గతంలో పిచ్చి పనులు చేసిన తుగ్లక్ కూడా సిగ్గుపడే పరిస్థితి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రకటనలు చూస్తుంటే తుగ్లక్ కూడా సిగ్గుపడుతాడు. ఓవైపు ఇంటర్మీడియేట్ ప్రవేశాలు ఈ ఏడాది నుంచి తీసుకోమని అంటాడు... రెండు రోజుల్లో ఇంటర్ అడ్మిషన్లు అంటూ ఇంటర్మీడియేట్ బోర్డు ప్రకటనలు చేస్తుంది. ముఖ్యమంత్రి చెప్పే మాటలకు ప్రభుత్వ శాఖలు చేసే ప్రకటనలకు పొంతన లేకుండా పోయిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి.. సీఎం పదవికి ఉండే డిగ్నిటీని కాపాడాలన్నారు. ఇంటర్మీడియేట్ విద్యతో పెట్టుకోవాలని ఆలోచన చేస్తే విద్యార్థుల తల్లితండ్రులతో, కొరివి తో తలగొక్కునట్లే కచ్చితంగా వాళ్లంతా మీ ప్రభుత్వాన్ని పడగొట్టటం ఖాయం అన్నారు.ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఆకునూరి మురళి నేతృత్వంలో విద్యా కమిషన్ వేసి మూడేళ్ల సమయాన్ని వృథా చేశారని కవిత ఆరోపించారు. ఇంటర్ పాస్ పర్సంటేజీ 45 శాతం చేయాలని ఆ కమిషన్ సిఫార్సు చేయడం విడ్డూరంగా ఉందని, 39 శాతం ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డికి అదే రూల్ వర్తింపజేస్తే సీఎం సీటులోనే ఉండరని ఎద్దేవా చేశారు. కమిషన్ నివేదికను సీఎం చెత్తబుట్టలో వేస్తాననడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ కేకే కమిషన్ అంటున్నారు, దాని నివేదిక ఎప్పుడొస్తుంది, ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రానికి ఏటా రూ.2 లక్షల కోట్ల ఆదాయం వస్తుండగా, అందులో రూ.లక్ష కోట్లను విద్య, వైద్యానికి కేటాయించి ఉచితంగా అందించవచ్చని కవిత తెలిపారు. దీనికి కేవలం పొలిటికల్ విల్ పవర్ మాత్రమే కావాలన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి



**ముద్ర, హైదరాబాద్:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ధర్మ సంస్థాపన కోసం అవతరించిన శ్రీకృష్ణుడి జీవితం మానవాళికి ఎన్నో గొప్ప సందేశాలను అందిస్తుందని పేర్కొన్నారు. ఫలితాన్ని ఆశించకుండా కర్తవ్యాన్ని నిర్వర్తించడం, క్లిష్ట పరిస్థితుల్లోనూ సత్యం, ధర్మం వైపు నిలబడటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. జన్మాష్టమి పర్వదినం ప్రజల జీవితాల్లో ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలను నింపాలని సీఎం ఆకాంక్షించారు.

# సంపూర్ణ మార్పు కోసం సీపీఐ సమరశంఖం



**ముద్ర, న్యూఢిల్లీ:** దేశ రాజకీయాల్లో సంపూర్ణ మార్పు కోసం సీపీఐ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని సీపీఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డా. కే. నారాయణ తెలిపారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో దేశవ్యాప్తంగా 'జైలు భరో' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. నవంబర్ 7న అక్టోబర్ సోషలిస్టు విప్లవ దినోత్సవం, అక్టోబర్ 2న మతసామరస్యం, జాతీయ సమైక్యతపై కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

సీపీఐ జాతీయ కార్యదర్శి కే. రామకృష్ణ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో 300కు పైగా మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు ఉన్నాయని ఆరోపించారు. వెంటనే కరువు మండలాలను ప్రకటించి రైతులకు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు సెప్టెంబర్ 8న విజయవాడలో సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## రాహుల్ గాంధీతో రాకేష్ దత్తా భేటీ



**ముద్ర, న్యూఢిల్లీ:** తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, కులగణన, OBC విద్యార్థుల సమస్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (HCU) విద్యార్థి నాయకుడు రాకేష్ దత్తా చర్చించారు. All India OBC Students Association ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో దాదాపు 45 నిమిషాల పాటు రాహుల్ గాంధీ విద్యార్థి నాయకులతో మాట్లాడారు. తెలంగాణలో సుమారు రూ.10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రాకేష్ దత్తా వివరించారు. అలాగే కులగణన, NF-OBC ఫెలోషిప్‌లో స్లాట్లు పెంచడం, పెండింగ్ నిధుల విడుదల అంశాలను ప్రస్తావించారు. సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రితో జరిగే భేటీలో ఈ అంశాలను ప్రస్తావిస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చినట్లు రాకేష్ దత్తా తెలిపారు. అనంతరం రాహుల్ గాంధీ తన షర్టుపై 'RG' అని సంతకం చేశారు.

# స్వదేశీ 'కామికేజ్'కు మరో బలం

**మ్యూనిషన్స్ ఇండియా–డ్రోగో ఏరోస్పేస్ మధ్య కీలక ఎంవోయూ**

**ముద్ర, హైదరాబాద్ :** భారత రక్షణ రంగంలో స్వదేశీ సాంకేతికతకు మరింత ఊతమిచ్చే కీలక ఒప్పందం కుదిరింది. రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్ (ఎంఐఎల్), డ్రోగో ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. దేశీయంగా యూఏవీలు, లోయిటరింగ్ మ్యూనిషన్ వ్యవస్థల రూపకల్పన, అభివృద్ధి, సమీకరణలో రెండు సంస్థలు కలిసి పనిచేయనున్నాయి.

ఈ భాగస్వామ్యంలో డ్రోగో ఏరోస్పేస్ యూఏవీ ప్లాట్‌ఫామ్‌ల రూపకల్పన, అభివృద్ధి, తయారీపై దృష్టి పెట్టనుండగా.. ఎంఐఎల్ తన మందుగుండు సామగ్రి, వార్‌హెడ్ సాంకేతిక నైపుణ్యాన్ని అందించనుంది. మ్యూనిషన్–యూఏవీ సమీకరణ, పరీక్షలు, నాణ్యతా ధ్రువీకరణ వంటి అంశాల్లోనూ ఉమ్మడి కృషి జరగనుంది.

ఇటీవల హైదరాబాద్‌లో విజయవంతంగా పరీక్షించిన డ్రోగో ఏరోస్పేస్ 'డెల్టా వింగ్ కామికేజ్' యూఏవీ/లోయిటరింగ్ మ్యూనిషన్ ప్లాట్‌ఫామ్ ఈ భాగస్వామ్యంలో కీలకంగా మారనుంది. దీర్ఘశ్రేణి రక్షణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నట్లు సంస్థ తెలిపింది.

డ్రోగో ఏరోస్పేస్ సీఈఓ యశ్వంత్ బొంతు మాట్లాడుతూ.. భారత రక్షణ అవసరాలకు అధునాతన స్వదేశీ మానవరహిత వ్యవస్థలను అందించడంలో ఈ భాగస్వామ్యం కీలక ముందడుగని పేర్కొన్నారు. ఎంఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుమార్ వైభవ్ గౌర్ కూడా ఈ సహకారం భారత రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.

మొత్తంగా ఈ ఎంవోయూ దేశీయ రక్షణ తయారీ, సాంకేతిక స్వావలంబనకు మరో ముందడుగుగా నిలవనుంది.

## హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ పనులపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**ముద్ర, హైదరాబాద్ :** హకీంపేటలో నిర్మాణంలో ఉన్న ఎడ్యుకేషన్ హబ్ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌తో పాటు ప్రభుత్వ మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్ కాలేజీలు, 430 పడకల ఆస్పత్రి తదితర నిర్మాణాల పురోగతిని సీఎం సమీక్షించారు. అన్ని నిర్మాణ పనుల్లో సమన్వయంతో పనిచేయాలని, నాణ్యత, సాంకేతిక అంశాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ కాకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి, ఆ నీటిని ల్యాండ్‌స్కేపింగ్‌కు వినియోగించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ ఆవరణలో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులతో ప్రారంభమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష హాజరైన ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
www.mudranews.in
@mudranews
mudratv
శనివారం 05.09.2026



# వేదిక
Peoples Voice

మీ 'ముద్ర' వేయండి

నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిననేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, సంపాదకీయాలు ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్ గా మీ భావాలను వ్యక్తీకరించండి..

మీ రచనలు పంపాల్సిన వాట్సాప్ నం.: +91 98496 23744
అలాగే ఈ-మెయిల్ కూడా చేయొచ్చు: mudradaily@gmail.com

## లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్మెంట్

### ఈ మూడు విషయాలు తప్పనిసరి

నేటి కాలంలో డబ్బు సంపాదించే మార్గాలు ఎన్నో ఉన్నాయి. కానీ ఆ డబ్బును రెట్టింపు చేయడానికి ఉన్న మార్గాల్లో సరైనవి ఎంపిక చేసుకోవడం చాలా అవసరం. అంటే కొందరు తమ వద్ద డబ్బు మిగలగానే దానిని సేవింగ్ చేయాలని అనుకుంటారు. మరికొందరు మాత్రం ఆ డబ్బును రెట్టింపు చేయాలని అనుకుంటారు. డబ్బును రెట్టింపు చేయాలని అనుకునేవారు ప్రణాళిక ప్రకారంగా ఇన్వెస్ట్మెంట్ చేస్తూ ఉండాలి. వీటిలో కొన్ని విషయాలను గుర్తు పెట్టుకోవాలి. అంటే పెట్టుబడి పెట్టే డబ్బు ఏ రకంగా మనకు అవసరం పడాలి? ఎప్పుడు అందుబాటులోకి రావాలి? అనేది తెలుసుకున్నాకా.. ఆ తర్వాత ముందుకు వెళ్లాలి. అయితే ముఖ్యంగా ఈ మూడు విషయాల్లో అవగాహన ఉండాలి..




**సెలెక్టింగ్ ఫండ్**

చాలా మంది లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్మెంట్ చేయాలని అనుకుంటారు. కొందరు తమ కూతుర్లు లేదా కుమారులు . మరికొందరు వయసు పైబడిన వారు తమ మనవరాళ్ల కోసం లేదా మనుమల కోసం డబ్బును ఇన్వెస్ట్మెంట్ చేయాలని అనుకుంటారు. కనీస కాలపరిమితిని నిర్ణయించి వారు పెట్టిన పెట్టుబడి కంటే డబ్బులు వచ్చినా చాలు అని అనుకుంటారు. కానీ ప్రస్తుత కాలంలో చాలామంది మ్యూచువల్ ఫండ్ ను సెలెక్ట్ చేసుకుంటున్నారు. అయితే ఇందులోనూ ఫండ్ ను సెలెక్ట్ చేసుకునేటప్పుడు జాగ్రత్తగా వహించాలి. కొంతమంది ప్రస్తుతం గ్రోత్ ఉన్న ఫండ్ ను సెలెక్ట్ చేసుకోవాలని అనుకుంటారు. కానీ తాత్కాలిక పరిస్థితి కాకుండా.. ఆ ఫండ్ చరిత్రను కూడా తెలుసుకోవాలి. అంతేకాకుండా అందులో ఇన్వెస్ట్మెంట్ చేస్తే లాభం రాకపోయినా సేఫ్ గా ఉంటుందా? లేదా అనేది తెలుసుకోవాలి. ఈ విధంగా చేస్తే ఎప్పటికైనా ఊహించిన దాని కంటే రిటర్న్స్ వచ్చే అవకాశం ఉంటుంది.

**టెన్యూర్ ప్రకారం గా ఇన్వెస్ట్మెంట్**

ఇన్వెస్ట్మెంట్ చేసేటప్పుడు ఎంతకాలం వెయిట్ చేస్తాము అన్నది కూడా ఇంపార్టెంట్. ఎందుకంటే ఇలా పెట్టి అలా రిటర్న్స్ రావాలంటే కుదరదు. ఎక్కువ మొత్తంలో రిటర్న్స్ రావాలంటే చాలా రోజులు వెయిట్ చేయాల్సిందే. కనీసం ఐదు నుంచి పది సంవత్సరాలపాటు వెయిట్ చేస్తే ఆశించిన దానికంటే ఎక్కువ డబ్బు వచ్చే అవకాశాలు ఉంటాయి. అందువల్ల మనం ఎంతకాలం టెన్యూర్ ను సెలెక్ట్ చేసుకుంటున్నాం అనేది చాలా ముఖ్యం అని మార్కెట్ నిపుణులు తెలుపుతున్నారు.

**పెట్టుబడి మర్చిపోవడం**

పెట్టుబడి పెట్టిన తర్వాత దాని గురించి పట్టించుకోకుండా ఇతర వాటిపై ఆలోచన చేయాలి. ఎందుకంటే పదేపదే ఇన్వెస్ట్మెంట్ చేసినా ఫండ్స్ చూస్తూ ఉంటే మనసు ఆందోళన కలుగుతుంది. కొన్ని రకాల మ్యూచువల్ ఫండ్స్ లో ఎప్పటికీ గ్రోత్ ఉండే అవకాశం ఉండదు. అందువల్ల ఇలాంటి ఫండ్స్లో ఇన్వెస్ట్మెంట్ పెట్టి కనీసం ఐదు సంవత్సరాల పాటు మర్చిపోయిన విధంగా ఉంటూ.. వాటిని పట్టించుకోకపోతే.. ఆ తర్వాత రిజల్ట్ తెలుస్తుంది.

## పడుకున్న వెంటనే నిద్ర పట్టకపోవడానికి కారణం

రాత్రి పడుకున్న వెంటనే నిద్ర పట్టాలని చాలా మంది అనుకుంటారు. కానీ ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ ఆలోచనలు ఉండడం వల్ల బెడ్ పైకి వెళ్లిన వెంటనే నిద్ర రాదు. కొందరు గంటల తరబడి మెలకువగానే ఉంటారు. మరికొందరికి నిద్ర పట్టినా మధ్య మధ్యలో మెలకువ వస్తుంటుంది. దీనికి ప్రధాన కారణం కార్టిసాల్ అనే హార్మోన్ అసమతుల్యత అని కొందరు వైద్య నిపుణులు అంటున్నారు. అసలేంటీ ఈ కార్టిసాల్ హార్మోన్?

కార్టిసాల్ అనేది అడ్రినల్ గ్రంథులు ఉత్పత్తి చేసే హార్మోన్. ఇది శరీరంలో శక్తి వినియోగం, రక్తంలో చక్కెర స్థాయిలు, రోగ నిరోధక వ్యవస్థలను నియంత్రిస్తుంది. సాధారణంగా ఉదయం లేవగానే ఈ హార్మోన్ స్థాయిలు ఎక్కువగా ఉండి, రోజంతా క్రమంగా తగ్గుతూ రాత్రి నిద్రపోయే సమయానికి చాలా తక్కువగా ఉండాలి. అప్పుడు మాత్రమే శరీరం విశ్రాంతి మోడ్‌లోకి వెళ్లి నిద్ర సులభంగా పడుతుంది.

ఒక శరీరంలో ఒత్తిడి ఎక్కువగా ఉండటం వల్ల రాత్రి సమయంలో కూడా కార్టిసాల్ స్థాయిలు తగ్గకుండా ఉంటాయి. దీంతో మెదడు అప్రమత్తత అనే స్థితిలోనే ఉంటుంది. దీంతో నిద్ర పట్టడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీర్ఘకాలం ఇలా కొనసాగితే శారీరక, మానసిక ఆరోగ్యం రెండూ దెబ్బతింటాయి.

కార్టిసాల్ హార్మోన్ తగ్గకపోవడానికి అధిక పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆందోళన వంటివి ఉంటాయి. నిద్రలేమితో పాటు ఉదయం లేవగానే అలసటగా ఉండటం, రోజంతా చిరాకు, ఏకాగ్రత తగ్గిపోవడం, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు ఎక్కువ రోజులు ఉంటే వైద్యులను సంప్రదించడం మంచిది.

ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, ఒకే సమయానికి లేవడం చాలా ముఖ్యం. రోజుకు కనీసం 30 నిమిషాలు నడక, యోగా లేదా వ్యాయామం చేయడం వల్ల కార్టిసాల్ స్థాయిలు సమతుల్యంగా ఉండేందుకు సహాయపడుతుంది. రాత్రి పడుకునే గంట ముందు మొబైల్, టీవీ వంటి స్క్రీన్‌లకు దూరంగా ఉండాలి. ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు కూడా ఒత్తిడిని తగ్గిస్తాయి.

## డ్రై ఫ్రూట్స్

### ఇలా తినాలి

ప్రస్తుత కాలంలో ఆరోగ్యమే మహాభాగ్యం అని అనుకోవాల్సి వస్తుంది. ఒత్తిడితో పాటు అదనపు పని భారం పెరగడంతో శరీరానికి అదనపు శక్తి కావాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సమయంలో డ్రై ఫ్రూట్స్ కు ఎక్కువగా ఆదరణ పొందుతోంది. సాధారణ ఫ్రూట్స్ కంటే వీటిలో అత్యధిక పోషకాలు ఉంటాయని కొందరు నిపుణులు తెలుపుతున్నారు. అయితే వీటిని సరైన మార్గంలో తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని.. ఇష్టం వచ్చినట్లు తింటే అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇలాంటి అప్పుడు డ్రై ఫ్రూట్స్ ను ఏ విధంగా తీసుకోవాలి?



మార్కెట్లో లభించే డ్రై ఫ్రూట్స్ లో బాదం కచ్చితంగా ఉంటుంది. ఒక్కో బాదం గింజలో ప్రోటీన్ 6 గ్రాములు ఉంటుంది. పీచు పదార్థం నాలుగు గ్రాముల వరకు ఉంటుంది. ఆరోగ్యకరమైన కొవ్వులు 14 గ్రాములు ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అయితే బాదంను పెద్దలు ప్రతిరోజూ ఐదు గింజలు మాత్రమే తీసుకోవాలి. పిల్లలు మూడు గింజలు తీసుకుంటే సరిపోతుంది. వీటిని నేరుగా కాకుండా రాత్రంతా నానబెట్టి ఉదయం పొట్టు తీసి తినడం వల్ల శరీరంలో ఉష్ణోగ్రత పెరగకుండా ఉంటుంది.

బాదం కొనేవారు జీడిపప్పును కచ్చితంగా కొనుగోలు చేస్తారు. ఇందులో ప్రోటీన్ ఐదు గ్రాములు, కొవ్వులు 14 గ్రాములు, పీచు పదార్థం ఒక గ్రామం ఉంటుంది. ఎముకల ఆరోగ్యానికి, నాడీ వ్యవస్థ మెరుగుపరడానికి జీడిపప్పు ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే జీడిపప్పును క్రమ పద్ధతిలో తీసుకోవాల్సిన అవసరం ఉంది. వీటిని నేరుగా తీసుకోవచ్చు. పిల్లలు మూడు గింజలు, పెద్దలు 5 గింజల వరకు తినవచ్చు. కానీ కొందరు దీనిని రోస్ట్ చేసి తింటారు. అలా చేయడం ఆరోగ్యకరం కాదు.

శరీరంలో అధిక ఉష్ణోగ్రత తగ్గాలంటే సబ్జా గింజలకు ప్రిఫరెన్స్ ఇస్తారు. వీటిలో ప్రోటీన్ ప్రోటీన్ 14.8 గ్రాములు ఉంటుంది. కార్బోహైడ్రేట్లు 63.8 గ్రాములు ఉంటుంది. అలాగే ఇనుము, మెగ్నీషియం ఇందులో లభిస్తుంది. ఫైబర్ ఎక్కువగా తీసుకోవాలని అనుకునే వారికి ఇవి ప్రయోజనకరంగా ఉంటాయి. సజ్జలను నేరుగా కాకుండా నానబెట్టి ఇతర పానీయాలతో కలిపి తీసుకోవచ్చు. ఇలా కలిపిన మిశ్రమాన్ని పెద్దలు ఒక స్పూన్ తీసుకోవాలి.

వాల్ నట్స్ వంటి డ్రైఫ్రూట్స్ కు కూడా ఇటీవల ప్రాధాన్యత పెరుగుతుంది. వీటిలో 4.3 గ్రాముల ప్రోటీన్, 18.5 గ్రాముల కొవ్వు, 1.9 గ్రాముల పీచు పదార్థం ఉంటుంది. మెదడు పనితీరును మెరుగుపరిచేందుకు వీటిని ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. వాల్నట్స్ను పిల్లలకు ప్రతిరోజు ఒక గింజ ఇస్తూ ఉండాలి. పెద్దలు రెండు గింజలు తినవచ్చు. వీటిని నేరుగా పరిగడుపున తీసుకుంటే ప్రయోజనకరంగా ఉంటుంది.

ఇటీవల కాలంలో అవిస గింజలు ఎక్కువగా తీసుకుంటూ ఉన్నారు. ఎందుకంటే వీటిలో 18 గ్రాముల ప్రోటీన్లు, 27 గ్రాముల పీచు పదార్థం, 42 గ్రాముల కొవ్వులు ఉంటాయి. వీటిని పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకపోవడమే మంచిది. పెద్దలు మాత్రం పెరుగు లేదా ఓట్స్ తో కలిపి ఒక స్పూన్ తీసుకుంటే సరిపోతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల తక్కువ తిని ఎక్కువగా నీరు తీసుకునే ప్రయత్నం చేయాలి.

## ఒత్తిడితో గుండెపోటు..!



మన గుండె ఆరోగ్యాన్ని అనేక అంశాలు ప్రభావితం చేస్తాయి. ఆహారపు అలవాట్లు, జీవనశైలి కూడా గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి అంటున్నారు నిపుణులు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే? మీరు ఎక్కువ ఒత్తిడికి గురి అవుతుంటారు. అయితే ఈ ఒత్తిడి కూడా మీ గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందట. ఇంతకీ ఈ రెండి మధ్య సంబంధం ఏంటి? ఎందుకు ఇలా ఒత్తిడి ఉంటే గుండెకు ఎఫెక్ట్ అవుతుంది అనే వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం.

ఒత్తిడిని తీసుకుంటే, అది గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది అనేది వాస్తవం. ఈ రోజుల్లో ఒత్తిడి గుండె సంబంధిత వ్యాధులకు అతి పెద్ద మూలంగా మారిందనేది నిపుణులు చెబుతున్న మాట. గుండె సంబంధిత వ్యాధులకు ఒత్తిడి అతి పెద్ద కారకం. అతి పెద్ద విషయం ఏమిటంటే, అధిక ఒత్తిడి వారి గుండె ఆరోగ్యానికి చాలా హానికరం అనే వాస్తవం ప్రజలకు తెలియదు. ఒత్తిడి అనేది భావోద్వేగ భారం మాత్రమే కాదు. గుండె జబ్బులకు ఇది ఒక ప్రధాన ప్రమాద కారకం.

మన దైనందిన జీవితంలో మనం ఎక్కువ ఒత్తిడిని తీసుకుంటే కాలక్రమేణా మన ఆలోచనా సామర్థ్యం మారుతుంది. ఈ మార్పు గుండెపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. నిద్ర ఉండదు. సరిగ్గా తినరు. దీర్ఘకాలిక ఒత్తిడి కారణంగా తలనొప్పి, జీర్ణ సమస్యలు, కండరాల నొప్పి వంటి సమస్యలు ఎక్కువ వస్తుంటాయి. వీటి వల్ల రోగనిరోధక శక్తి తగ్గి గుండె సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువ ఉంటుంది. తుఫాను విధ్వంసానికి కారణమైనట్లే, నిరంతర ఒత్తిడి కూడా గుండెకు హాని కలిగిస్తుంది అన్నమాట. ఒత్తిడి రక్తపోటు పెరుగుదల, వాపు, అనారోగ్యకరమైన జీవనశైలి పెరుగుదలకు దారితీస్తుంది.

ఒత్తిడి వల్ల రక్తపోటు పెరుగుతుంది. ఈ ప్రభావం గుండె మీద పడుతుంది. రక్తనాళాలు మూసుకొని పోతాయి. దీని వల్ల గుండె పోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అతిగా తినడం, చెడు వ్యసనాలు, వ్యాయామం చేయకపోవడం వంటివి కూడా ఒత్తిడి వల్లనే సంభవిస్తుంటాయి. వీటన్నింటి వల్ల గుండె ప్రమాదంలోనే ఉంటుంది.

అందుకే మన హృదయాన్ని కాపాడుకోవాలంటే కచ్చితంగా ముందుగా ఒత్తిడికి దూరంగా ఉండాలి. ఒత్తిడి నిర్వహణ కళలో ప్రావీణ్యం సంపాదించాల్సిందే. మన స్వంత ఆరోగ్యం గురించి మనం స్పృహతో ఉండాలి. ఒత్తిడి ముడుతలను కూడా తెస్తుంది మీకు తెలుసా? మీ ఫేస్ చాలా పెద్ద వయసు ఉన్న వారిలా కూడా కనిపిస్తుంది. అందుకే ఈ ఒత్తిడిని పక్కన పెట్టేస్తే ఏ సమస్య ఉండదు. సో ఒత్తిడికి కారణం ఏమిటి? దాని పరిష్కారం ఏమిటి? అనే వాటిని తెలుసుకొని గుండె రక్షణను బలోపేతం చేయడం ప్రారంభించాలి. ఇలా చేస్తే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

## డేటింగ్ కి చమట వాసన?

డేటింగ్‌కు వెళ్లే ముందు నీటుగా స్నానం చేసి.. నచ్చిన చొక్కా తొడుక్కుని.. గుబాళించే పెర్ఫ్యూమ్ కొట్టుకుని వెళ్లడం పాతకాలం పద్ధతి. మన జెన్ జెడ్ బ్రోస్ ఆలోచనలు ఎప్పుడూ కాస్త 'డిఫరెంట్'గా ఉంటాయిగా.. ఇప్పుడు నెట్టింట 'ఫెరోమోన్ మాక్సింగ్' పేరిట వింత ట్రెండ్ వైరల్ అవుతోంది. అదేంటంటే.. డేట్ కంటే రెండు రోజుల ముందే స్నానానికి సెలవు ప్రకటించడం.. పాత చమట దుస్తులే మళ్లీ వేసుకోవడం.. అంతటితో ఆగితే మనోళ్లు ఎందుకవుతారు? తమలోని 'న్యాచురల్ అట్రాక్షన్'ను పెంచుకోవడానికి ఏకంగా మూత్రం కూడా తాగుతున్నారట!

ఈ 'మాక్సింగ్' సంస్కృతిలో భాగంగా ఇప్పటికే లుక్స్, బాడీ బిల్డింగ్, స్కిన్ కేర్ అని రకరకాల ప్రయోగాలు చేశారు. ఇప్పుడేమో దృష్టి సహజ శరీర వాసన మీద పడింది. స్నానం చేయకుండా చమట వాసనతో వెళ్తే అవతలి వ్యక్తులు మన 'ఫెరోమోన్స్'కు పడిపోతారని వీళ్ల గట్టి నమ్మకం. జంతువుల్లో ఫెరోమోన్స్ పనిచేస్తాయని సైన్స్ చెప్పింది నిజమే గానీ మనుషుల్లో చమట కంపు కొడితే ఆకర్షణ పెరుగుతుందని ఎక్కడా రాసి లేదు. వాసన పక్కన ఉన్నవాళ్లు పారిపోవడం ఖాయం. ఫెరోమోన్లు పెరుగుతాయనే అపోహతో మూత్రం తాగడం లాంటి అసహ్యకరమైన చర్యలకు పూనుకోవడం అత్యంత ప్రమాదకరమని డాక్టర్లు నెత్తీనోరు బాదుకుంటున్నారు. ఇది ఆకర్షణను పెంచకపోగా తీవ్రమైన ఇన్ఫెక్షన్లు, ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. సోషల్ మీడియాలో వ్యూస్ కోసం ఎవరో పెట్టిన పిచ్చి పోస్టులను ఫాలో అయితే ఆసుపత్రి పాలవ్వడం. ఈ వింత ట్రెండ్‌పై భారతీయ యువతులు మాత్రం తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. న్యాచురల్ బాడీ ఆరర్ వేరు, ఉద్దేశపూర్వకంగా మురికిగా రావడం వేరు. కనీస పద్ధతి లేకుండా వస్తే మొదటి డేటే ఆఖరి డేట్ అవుతుంది. ఇది సోషల్ మీడియా సృష్టించిన ఇంకో దరిద్రమైన 'డేటింగ్ హ్యాక్'. పర్ఫ్యూమ్ కొట్టుకోకపోయినా పర్లేదు కానీ చెమట కంపుతో వస్తే భరించడం కష్టం.



## ఈ ఇసుక బీచ్ లు చాలా స్పెషల్

హాలీడేస్ ను ఎంజాయ్ చేయాలి అనుకుంటే బీచ్‌లు చాలా ప్రత్యేకంగా నిలుస్తాయి కదా. నీటి అలల మధ్య సరదాగా గడుపుతూనే, మన టెన్షన్లన్నింటినీ సులభంగా మరచిపోతాము. అలాగే, బీచ్ సెలవులు వేసవి సెలవులకు ఉత్తమమైన ప్రదేశంగా ఉంటాయి కూడా. మీరు మీ సెలవుల గమ్యస్థానంగా భారతదేశంలో ఉన్న అనేక బీచ్‌లలో దేనినైనా ఎంచుకోవచ్చు. కానీ మీ కళ్ళ ముందు కలల ప్రపంచం నిజమవుతుందని మీరు చూడాలనుకుంటే, మీరు ప్రపంచంలోని అనేక తెల్లని ఇసుక బీచ్‌లను అన్వేషించవచ్చు. నీలిరంగు నీరు ఇసుకతో కూడిన తెల్లని బీచ్‌లను కలిసినప్పుడు, అది ఒక ఫాంటసీ ప్రభావాన్ని సృష్టిస్తుంది కదా. ఇది మనస్సును చాలా సంతోషపరుస్తుంది. కాబట్టి ఈ రోజు మనం ప్రపంచంలోని కొన్ని తెల్లని ఇసుక బీచ్‌ల గురించి తెలుసుకుందాము. తర్వాత ట్రై చేయండి కూడా.

**వైట్‌హావెన్ బీచ్, ఆస్ట్రేలియా:** ఈ బీచ్ లో ఆస్ట్రేలియాలో ఉంది. విట్‌సండే దీవుల మధ్యలో ఉంది ఈ బీచ్. దీన్ని సిలికా ఇసుక అని కూడా పిలుస్తుంటారు. ఇక్కడ నడవడం ఒక ప్రత్యేకమైన అనుభూతిలా అనిపిస్తుంది. అలాగే ఇక్కడి నీరు బాగా నీలం రంగులో ఉంటుంది. అందుకే ఈ బీచ్ మెరుస్తుంది కూడా.

**నవాగియో బీచ్, గ్రీస్:** గ్రీస్ లో ఉన్న ఈ నవాగియో బీచ్ ను షిప్‌రెక్ బీచ్ అని కూడా పిలుస్తుంటారు. నవాగియోలో సున్నపురాయి శిఖరాలు, ఉత్కంఠభరితమైన ఓడ శిథిలాలు, నీటి స్పష్టత చూస్తే ఆ రోజును మర్చిపోతాము. మీరు దాన్ని చూస్తే అది నిజమా? లేదా మనం వచ్చిన ప్రదేశం ఏమైనా ఫోటోషాప్ చేసి పెట్టారా అనేట్టుగా ఉంటుంది. అంత అందంగా ఉండే ఆ ప్రకృతిని చూసి నమ్మడం కూడా కష్టమే.

**ఎక్సుమా, బహామాస్:** ఇక్కడి జలాలు చాలావరకు పారదర్శకంగా ఉంటాయి. ఇవి ఎక్కువగా అన్‌టచ్డ్ అవుట్ దీవులలో భాగమై ఉంటాయి. ముఖ్యంగా ఇవి పైలట్‌లకు మార్గదర్శక సాధనంగా ఉపయోగపడతాయి. ఈ బీచ్ మహా అద్భుతమనే చెప్పడంలో సందేహం లేదు.

**అన్సే లాజియో, సీషెల్స్:**

ప్రపంచంలోని అత్యుత్తమ బీచ్‌లలో ఒకటి ఈ అన్సేలాజియో. . ఇది ప్రాస్లిన్‌లో ఉంటుంది. పెనిన్సులా లాంచ్ బీచ్ దాని సిల్కీ వాటర్స్, అద్భుతమైన బ్యాక్‌డ్రాప్‌తో మీకు అందంగా, రమణీయంగా కనిపిస్తుంది.

**హమోవా బీచ్, హవాయి:** వైకికి కంటే చాలా తక్కువ జనాభా ఉండూ ఈ మౌయిలోని హమోవా బీచ్ ఉష్ణమండల వృక్షసంపదను కలిగి ఉంది. భారీ అలలు, చాలా స్పష్టమైన నీటితో అద్భుతంగా ఉంటుంది. పర్యావరణాన్ని ఇష్టపడే వారికి ఒక నిశ్శబ్ద స్వర్గం వంటి అనుభూతిని అందిస్తుంది.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
శనివారం 05.09.2026
www.mudranews.in | @mudranews

5 జనరల్ న్యూస్
GENERAL NEWS

**గోజీ బెర్రీలు:** ముడతలు తగ్గేందుకు తోడ్పాటు – గోజీ బెర్రీలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ ప్రభావం నుంచి చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయి.



# మోసపూరిత పాలనపై గళమెత్తిన మహిళలు

### చేవెళ్లలో భారీ వంటా-వార్పు నిరసన

**ముద్ర, చేవెళ్ల:** కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల విఫల పాలన, మోసపూరిత విధానాలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన 7 రోజుల నిరసన పిలుపులో భాగంగా, చేవెళ్ల నియోజకవర్గ కేంద్రం శంకర్ పల్లి చౌరస్తా వద్ద మూడవ రోజు వంట వార్పు నిరసన కార్యక్రమం నిర్వహించారు.మండల అధ్యక్షుడు పెద్దోళ్ళ ప్రభాకర్ అధ్యక్షతన, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, మహిళలతో కలిసి రోడ్డుపైనే పొయ్యిలు పెట్టి భారీ ఎత్తున వంటా–వార్పు నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమహిళలకు రూ. 82 వేలు బాకీ పడ్డారు కాంగ్రెస్ నాయకులు గ్రామాలలోకి ఓట్లు అడగ డానికి వస్తే,మహిళకు ముందు బాకీ ఉన్న రూ. 82,000 ఇచ్చాకే మాట్లాడాలని, కాంగ్రెస్ ను ప్రజలు నిలదీయాలని,ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని అన్నారు.తులం బంగారం ఏమైందని ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అసలుకే సున్నం పెట్టారన్నారు.ఆడబిడ్డలకు తులం బంగారం ఇచ్చిన తర్వాతే కాంగ్రెస్ నాయకులు ప్రజల ముందుకు రావాలన్నారు.రూ. 4,000 పెన్షన్ ఇస్తామని చెప్పి, వృద్ధులు, వికలాంగులు, వితంతువులను దారుణంగా మోసం చేశారు. పాత పెన్షన్ రూ. 2,000 కూడా రెండు నెలలుగా ఇవ్వలేదు పెన్షన్‌దారులకు ఒక్కొక్కరికి ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 66,000 బాకీ పడింది. అందుకే ప్రభుత్వం ఎన్నెన్ని బాకీ పడిందో ప్రజలకు వివరిస్తూ "బాకీ కార్డులు" పంపిణీ చేస్తున్నా న్నారు. వికలాంగులకు రూ. 6,000 ఇస్తామన్న హామీ గాలికి వదిలేశారు. 18 ఏళ్లు నిండి చదువుకునే ఆడపిల్లలకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామన్న మాటనూ అటకెక్కించారని అన్నారు.మైకు పట్టుకుంటే కేసీఆర్‌పై ఆరోపణలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి పాలన చేతకాక, ఎప్పుడు మైకు పట్టుకున్నా కేసీఆర్ గారిని తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ధ్యాజమేతారు.ప్రజా సమస్యలను పరిష్కరించడం మానేసి కాలక్షేపం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ ప్రజావ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో నియోజక వర్గ మాజీ ఇన్చార్జి దేశమల్ల ఆంజనేయులు మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణరెడ్డి,రాష్ట్ర నాయకుడు విజయ ఆర్య క్షత్రియ, నాయకులు సుజాత, ప్రసన్న శేఖర్, మంగమ్మ మల్లేష్, సువర్ణ యాదయ్య,దండు లత సత్యం, పెద్దోళ్ల విజయలక్ష్మి , నత్తి లావణ్య కృష్ణ రెడ్డి,రాధిక మల్లేష్,విజయ భాస్కర్ రెడ్డి,మిట్ట రంగ రెడ్డి,మల్లారెడ్డి,బ్యాగరి సుదర్శన్,పూలపల్లి పృథ్వి,రఘు,నరేందర్ రెడ్డి ,వెంకటేశ్వర రెడ్డి,రాం ప్రసాద్,చాకలి గూడెం పాండు, ఉరడి నర్సింలు,మాధవ్ రెడ్డి,మాణిక్య రెడ్డి, ర వికుమార్, మొహ మ్మద్ జహెద్,మాజీ సర్పంచ్ జంగారెడ్డి,శేరీ శివ రెడ్డి,పెద్దోళ్ల గోపాల్,ఆలూరు మాజీ సర్పంచ్ నర్సింలు, కసిరే వెంకటేష్,శ్రీ నివాస్ గౌడ్,ఉపేందర్ రెడ్డి,బ్యాగరి నర్సింలు,చాకలి కృష్ణ,తోట చంద్ర శేఖర్ బాలు,ముకుందం గౌడ్,రామకృష్ణ రెడ్డి, పెద్దోళ్ల శ్రీనివాస్, ఉద్యమకారుడు షేరీ రాజు, తదితర,పార్టీ నాయకులు ,మహిళలు ,వృద్ధులు,వికలాంగులు బారి ఎత్తున పాల్గొన్నారు.





### హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**ముద్ర, మల్కాజ్‌గిరి :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారి పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ మల్కాజ్‌గిరి నియోజక వర్గంలో శుక్రవారం ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వివిధ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.వృద్ధులు, వికలాంగులు, మహిళలు, విద్యార్థులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ పలు ప్రాంతాల్లో సదస్సులు, వంటా వార్పు కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, కేసీఆర్ కిట్టు, కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ పథకాల కింద తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు వంటి హామీలను అమలు చేయాలని ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశాయి.హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: ఎమ్మెల్యేఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.వృద్ధులు, వికలాంగులు, మహిళలు, విద్యార్థులు, పేద కుటుంబాలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు అనేక హామీలు ఇచ్చినప్పటికీ, వాటి ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పూర్తిస్థాయిలో అందడం లేదని పేర్కొన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.చంద్రగిరి కాలనీలో నిరసన మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలోని చంద్రగిరి కాలనీలో సూర్యోదయ వెల్ఫేర్ సొసైటీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, వృద్ధులు, వికలాంగులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ హామీల అమలును డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ మేకల సునీత, రాము యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, జీకే హను మంతరావు, ప్రభాకర్ గౌడ్, వీరేశం యాదవ్, చిన్న యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర మౌళి, భాగ్యనంద రావు, సాయి గౌడ్, ఫరీద్, చందు, హేమంత్ పటేల్, బాలకృష్ణ, మారేడి రాజశేఖర్ రెడ్డి, పేపర్ శ్రీను, శేఖర్ గౌడ్, మహేష్, రాజు, నర్సింగరావు, మల్లేష్ యాదవ్, సాయి సాగర్, శ్రీరాములు, గౌస్, ఇమ్రాన్, ఉపేందర్, హిట్ల శీను, నజీర్, అరుణ్, శంకర్రావు, రాజేష్ గౌడ్, అవినాష్, నవీన్ రాజ్, సునీత, అనిత, లక్ష్మి , ఆనంద్, వైశాలి, రజిత, శ్రీదేవి, అన్నమ్మ, అరుంధతి, ఉషా, జ్యోతి, సుల్తానా, ఫర్హానా, లావణ్య తదితరులు పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

### తాండూర్ లో..

**ముద్ర ప్రతినిధి, తాండూర్:** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని భద్రేశ్వర కూడలిలో నిర్వహించిన "వెయ్యి రోజుల పాలనపై వృద్ధులు, వికలాంగులు, మహిళలతో సదస్సు" లో వంటా వార్పు కార్యక్రమంలో పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. మహిళలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పెళ్లి చేసుకున్న వారిలో ఒక్కరికైనా తులం బంగారం వచ్చిందా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 1000 రోజులు అవుతుందని, మరి మహిళలను కోటీశ్వరులను ఎప్పుడు చేస్తారని ప్రశ్నించారు.ఆసరా పెన్షన్‌ను రూ.2 వేల నుండి 4 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చినా మీలను మరచిపోయిందన్నారు. మహిళల సమస్యలపై టిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.

## భారత మహిళల కబడ్డీ హెడ్ కోచ్‌గా నీతా దడ్వే



**ముద్ర, హైదరాబాద్:** ఆసియా క్రీడల్లో బరిలోకి దిగనున్న భారత మహిళల కబడ్డీ జట్టుకు హెడ్ కోచ్‌గా దక్షిణ మధ్య రైల్వేకు చెందిన భారత మాజీ స్టార్ ప్లేయర్ నీతా దడ్వే నియమితులయ్యారు. ఆసియా క్రీడలు జపాన్‌లోని ఐచీ–నగోయా నగరాల్లో ఈనెల 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరుగుతాయి. కబడ్డీ పోటీలను సెప్టెంబర్ 21 నుంచి 26 వరకు నిర్వహిస్తారు. సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వేలో చీఫ్ ఆఫీస్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నీతా 2014 ఆసియా క్రీడల్లోనూ స్వర్ణ పతకం సాధించిన భారత మహిళల జట్టుకు హెడ్ కోచ్‌గా వ్యవహరించారు. నీతా శిక్షణలోనే భారత జట్టు 2016 దక్షిణాసియా క్రీడల్లో బంగారు పతకం సాధించింది. క్రీడాకారిణిగా ఎస్‌సీ రైల్వేస్ కోచ్ ధనం రెడ్డి వద్ద శిక్షణ తీసుకున్న నీతా ఇండియన్ రైల్వేస్ జట్టుకు 14 ఏళ్లపాటు ప్రాతినిధ్యం వహించారు. ఎనిమిదేళ్లపాటు కెప్టెన్‌గా వ్యవహరించి ఇండియన్ రైల్వేస్ జట్టుకు జాతీయ చాంపియన్‌షిప్ టైటిల్స్ అందించారు. 1996లో కేంద్ర ప్రభుత్వం నుంచి 'అర్జున అవార్డు' అందుకున్న నీతా 2004లో ఆటకు వీడ్కోలు పలికి 2011లో కోచ్‌గా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించారు. 'కబడ్డీ విషయానికి వస్తే ఆసియా క్రీడల్లో భారత జట్టు ఎప్పుడూ ఆధిపత్యం చలాయించింది. ఈసారి జోరు కొనసాగించి స్వర్ణ పతకంతో తిరిగి వస్తామన్న నమ్మకం ఉంది. ప్రస్తుతం బళ్లారిలో జాతీయ జట్టు శిబిరం కొనసాగుతోంది' అని 54 ఏళ్ల నీతా వ్యాఖ్యానించారు.

పంచాయతీ కార్యదర్శి పై దాడి, కులం పేరుతో దూషణ

## పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు



**ముద్ర ప్రతినిధి, తాండూర్:** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గొడుగు శ్రీనివాస్ తండ్రి లాలయ్య అదే గ్రామంలో గత 13 సంవత్సరాల నుంచి పంచాయతీ కార్యదర్శి గా విధులను నిర్వహిస్తున్నారు 03.09.2026 తేదీన మధ్యాహ్నం సుమారు 12:00 గంటలకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆదేశాల మేరకు, గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలంలో ఇల్లు నిర్మిస్తున్న విషయమై నోటీసు జారీ చేయడానికి మంగలి మొగులయ్య ఇంటికి వెళ్లినట్లు పేర్కొన్నారు.ఫిర్యాదుదారు తన అధికారిక విధులు నిర్వహిస్తున్న సమయంలో మంగలి సునీత, మంగలి స్వరూప, మంగలి నర్సింహులు, మంగలి శ్రీనివాస్, మంగలి జగన్, మంగలి నాగేష్ మరియు వారి బంధువు శ్రీహరి తదితరులు తనను అడ్డుకుని దాడి చేసి చొక్కా పట్టుకొని, గాయపరచి ఇతరుల సమక్షంలో అవమానకరమైన పదజాలంతో తన కులాన్ని దూషించినట్లు నిందితుడు గొడుగు శ్రీనివాస్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే ఇకనుండి మా ఇంటి సమీపానికి వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించినట్లు కూడా పేర్కొన్నారు.సంఘటన సమయంలో నిరటి మల్లేశం, గొట్లపల్లి బుచ్చమ్మ మరియు కొమిరె లింగయ్యలు అక్కడికి వచ్చి నిందితులను అడ్డుకుని ఫిర్యాదుదారుడిని రక్షించేందుకు ప్రయత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయినప్పటికీ నిందితులు దాడి మరియు దూషణలు కొనసాగించినట్లు తెలిపారు. నిందితుడు గొడుగు శ్రీనివాస్ ఫిర్యాదు ఆధారంగా పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో సంబంధిత నిబంధనల ప్రకారం నిందితులపై పోలీసులు కేసు నమోదు చేశారు.సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగుతుందని, సాక్షుల వాంగ్మూలలు నమోదు చేయడంతో పాటు అందుబాటులో ఉన్న ఆధారాలను సేకరించి చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ పేర్కొన్నారు

## జేఎన్‌టీయూ ప్రాంగణంలో విద్యార్థుల ఘర్షణ

### కేసు నమోదు, 8 మంది అదుపులోకి




**ముద్ర, కూకట్‌పల్లి :** హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ హాస్టల్ ప్రాంగణంలో రెండు విద్యార్థుల వర్గాల మధ్య చెలరేగిన తీవ్ర వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. ఓ విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారనే విషయమై ప్రారంభమైన వాగ్వాదం, చివరికి విద్యార్థి గుగులోత్ వసంతపై భౌతిక దాడికి దారితీసింది.గురువారం అర్ధరాత్రి డయల్–112 ద్వారా సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పెట్రోలింగ్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. అయితే శుక్రవారం తెల్లవారుజామున 2:00 గంటల ప్రాంతంలో ప్రధాన గేటు వద్ద విద్యార్థులు మళ్లీ ఘర్షణకు దిగారు. విధుల్లో ఉన్న పోలీసులపై దాడికి యత్నించడమే కాకుండా, పక్కనే ఉన్న కేఎస్ఆర్ /కేపీహెచ్‌బీ ప్రధాన రహదారిపై ధర్నాకు దిగి వాహనాల రాకపోకలకు తీవ్ర విఘాతం కలిగించారు.బాధితుడు వసంత ఫిర్యాదుతో పాటు హెడ్ కానిస్టేబుల్ కె. రాజు నాయక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి ప్రశాంత్, సందీప్, ఇస్మాయిల్ సహా ఎనిమిది మంది విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై జి. శశిధర్ గౌడ్, ఏఎస్సై ఎస్. వెంకటేష్ ఈ కేస్ దర్యాప్తును వేగవంతం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం




**ముద్ర, చేవెళ్ళ :** శంకరపల్లి మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక య్యారు వారికీ తపస్ ఆధ్వర్యంలో ఘన సత్కారం చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (TPUS) రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "గురు వందనం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వారిని శాలువా లతో సత్కరించారు. శంకరపల్లి మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల TPUS శంకరపల్లి మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన నందు, సుధాకర్ రెడ్డి ,లక్ష్మీకాంత్ రెడ్డి లను తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంటయ్య సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అత్యంత ప్రశంసనీయమైనవని అన్నారు.ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా భావితరాల నిర్మాణానికి బాధ్యతగా స్వీకరించి, ఎందరో విద్యార్థుల జీవితాల్లో స్ఫూర్తిని నింపుతున్న ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించడం అభినందనీయమని అన్నారు."నేటి బాలలే రేపటి ఉత్తమ పౌరులు" అనే లక్ష్యంతో విద్యార్థుల్లో జ్ఞానం, విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందిస్తూ మరింత అద్భుతమైన సేవలు అందించాలని, నవ సమాజ నిర్మాణంలో తమ వంతు పాత్రను మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలని TPUS శంకరపల్లి మండల శాఖ ఆకాంక్షించింది.ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన శ్రీ నందు, శ్రీ సుధాకర్ రెడ్డి, శ్రీ లక్ష్మీకాంత్ రెడ్డి గారికి TPUS శంకరపల్లి మండల శాఖ తరపున హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో .. తపస్ శంకర్ పల్లి అధ్యక్షులు శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శి బసవరాజు,జిల్లా సాంస్కృతిక బాధ్యులు జంగయ్య ,కవ్వగూడెం శ్రీను,రాజేందర్, హరిశంకర్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బీలో పాత నేరస్థుడి అరెస్ట్

### రూ.70 వేల విలువైన చోరీ సొత్తు స్వాధీనం



**ముద్ర, కూకట్‌పల్లి :** కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన పాత నేరస్థుడిని సీసీఎస్ కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ క్రైమ్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.70 వేల విలువైన చోరీ సొత్తుతో పాటు నేరానికి ఉపయోగించిన ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసు వివరాల ప్రకారం ఆగస్టు 29న ఉదయం కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్–1, రోడ్ నంబర్ 2లోని 'గణేష్ విల్లా'లో నివాసితులు నిద్రిస్తున్న సమయంలో నిందితుడు లోపలికి ప్రవేశించాడు. ఇంట్లోని లెనోవో ఐడియా ప్యాడ్ ల్యాప్‌టాప్, మోటోరోలా G96 5G మొబైల్ ఫోన్‌ను చోరీ చేసి బైక్‌పై పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఘటనా స్థలంలోని సిసిటివి ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల విశ్లేషణ ద్వారా కూకట్‌పల్లి బాలాజీనగర్‌కు చెందిన పాత నేరస్థుడు పాటిల్ సందీప్ అలియాస్ సందీప్ (27) ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. సెప్టెంబర్ 4న ఉదయం కేపీహెచ్‌బీ లులు మాల్ సమీపంలో చోరీ సొత్తును విక్రయించేందుకు యత్నిస్తుండగా పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి లెనోవో ల్యాప్‌టాప్, మోటోరోలా ఫోన్, నేరానికి వాడిన బజాజ్ పల్సర్ ఎన్ఎస్ 200 బైక్ (TS 08 JT 7156) ఒక వీవో ఫోన్‌ను రికవరీ చేశారు. గతంలోనూ పలు నేరాల్లో ప్రమేయం ఉన్న ఈ నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. కేసును వేగంగా ఛేదించిన సీసీఎస్ కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ పోలీసు బృందాలను అధికారులు అభినందించారు.

## 22ఏ భూముల సమస్యపై జనసేన నిరసన దీక్ష



**ముద్ర, కూకట్‌పల్లి :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆస్తిహక్కులను కాపాడాలని, 22–A భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన దీక్ష నిర్వహించారు. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. 22–A భూముల సమస్యతో ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న బాధితులకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.తరతరాలుగా అనుభవిస్తున్న తమ సొంత భూములను 22–A నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తులను అమ్మలేక, రిజిస్ట్రేషన్లు కాక, అత్యవసర సమయాల్లో బ్యాంకుల నుండి రుణాలు పొందలేక ప్రజలు ఆర్థికంగా కుంగిపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, సమగ్ర పరిశీలన చేపట్టి అర్హత ఉన్న భూములను 22–A జాబితా నుండి తొలగించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు మరియు జనసైనికులు భారీ బైక్ ర్యాలీగా తరలివచ్చి నిరసన దీక్షకు తమ పూర్తి సంఘీభావాన్ని తెలిపారు.

## శ్రావణ శుక్రవార మహోత్సవం



**ముద్ర, కూకట్‌పల్లి:** కూకట్‌పల్లిలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానంలో శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా ఆధ్యాత్మిక ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు శ్రీ భువనేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకంతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం అమ్మవారిని 108 శ్రేష్ఠమైన చీరలు, 108 కలవ పుష్పాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఉదయం 10:30 గంటలకు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చనలు చేశారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ మంత్రపుష్పం సమర్పించి, భక్తులకు హారతులు ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ విశేష పూజా కార్యక్రమంలో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## అశ్విని మృతి ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

**ముద్ర, హైదరాబాద్:** కమ్మదనం గురుకులంలో ఇంటర్మీడియట్ విద్యార్థిని అశ్విని అనుమానాస్పద మృతి ఘటనపై సమగ్ర విచారణ జరపాలని బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్ర కుమార స్వామి మానవ హక్కుల కమిషన్‌ను కోరారు. ఘటనను కేవలం ఆత్మహత్యగా పరిగణించకుండా, వేధింపులు, మానసిక ఒత్తిడి, వైద్య సహాయంలో జాప్యం, హాస్టల్ భద్రత వంటి అంశాలపై నిష్పాక్షికంగా దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేశారు.సీసీటీవీ ఫుటేజీ, పోస్టుమార్టం నివేదిక, డ్యూటీ రికార్డులు, ఇతర ఆధారాలను భద్రపరచాలని, నిర్లక్ష్యం తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు కుటుంబానికి పరిహారం అందించాలని కోరారు. గురుకులాల్లో విద్యార్థుల భద్రతపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 5.09.2026
www.mudranews.in | @mudranews



## గోజీ బెర్రీలు: వాపు తగ్గించడంలో సహాయం

గోజీ బెర్రీల్లో ఉండే కొన్ని సహజ సమ్మేళనాలు శరీరంలో వాపు తగ్గించే ప్రక్రియకు తోడ్పడవచ్చని భావిస్తారు.



## న్యూఢిల్లీలో ఇద్దరు మహిళా జర్నలిస్టులపై పోలీసుల దౌర్జన్యానికి ఐజేయూ ఖండన!

**ముద్ర, విజయవాడ/ చండీఘర్ :** విధి నిర్వహణలో ఉన్న ఇద్దరు మహిళా జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు దురుసుగా ప్రవర్తించి, అరెస్ట్ చేయడాన్ని, పోలీస్ స్టేషన్లో దౌర్జన్యం చేయడాన్ని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ తీవ్రంగా ఖండించింది.

ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్షుడు బల్వీందర్ సింగ్ జమ్మూ, సెక్రెటరీ జనరల్ డి. సోమసుందర్, శుక్రవారం విడుదల చేసిన మీడియా ప్రకటనలో మహిళా జర్నలిస్టులపై జరిగిన దౌర్జన్యం ఘటనకు బాధ్యులైన పోలీసులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యూఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా హాజరైన ఒక కార్యక్రమాన్ని కవర్ చేయడానికి 4PM డిజిటల్ చానల్ కు చెందిన ఇద్దరు మహిళా జర్నలిస్టులు నఫీసా ఖాన్, షాహిన్ ఖాన్ వెళ్ళారు.అయితే పోలీసులు విధి నిర్వహణలో ఉన్న ఇద్దరు మహిళా జర్నలిస్టులను అదుపులోకి తీసుకుని సాకేత్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్కడ స్టేషన్ హౌస్ అధికారి, మఫ్టీలో ఉన్న కొందరు మహిళా పోలీసులు మహిళా జర్నలిస్టులను లాఠీలతో కొట్టారని, చెంపదెబ్బలు కూడా కొట్టారని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆ ప్రకటనలో పేర్కొన్నది. మీడియాపై ఢిల్లీ పోలీసుల చర్యలు రోజు రోజుకు మితిమీరుతున్నాయని, మీడియా స్వేచ్ఛకు వారి చర్యలు భంగకరంగా పరిణమించాయనీ ఐ.జే.యు. ఆ ప్రకటనలో పేర్కొన్నది. ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వంపై 4PM చానల్ ఇటీవల విమర్శనాత్మక కథనాలను ప్రసారం చేసిన నేపథ్యంలో ఇద్దరు మహిళా జర్నలిస్టులపై ఈ దౌర్జన్యం జరిగినట్లు భావిస్తున్నామని ఐ.జే.యు. ఆ ప్రకటనలో పేర్కొన్నది. ఈ ఘటనకు బాధ్యులైన పోలీసులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఐ.జే.యు. ఆ ప్రకటనలో డిమాండ్ చేసింది.

## కోటి ఇళ్ల మైలురాయి దాటిన 'ఇంటింటికీ తెలుగుదేశం




**ముద్ర, మంగళగిరి:** తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న 'ఇంటింటికీ తెలుగుదేశం–2026' కార్యక్రమం సరికొత్త రికార్డు సృష్టించింది. 40 రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా కోటి ఇళ్లను సందర్శించింది. ఏపీలోని మొత్తం 1.35 కోట్ల ఇళ్లలో 73.6 శాతం ఇళ్లను పార్టీ శ్రేణులు సందర్శించడం విశేషం. ప్రతి ఇంటి సందర్శనను 'మై టీడీపీ' యాప్‌లో నమోదు చేస్తుండగా, 82 శాతం ఇళ్లను ఫొటోల ఆధారంగా డిజిటల్‌గా ధ్రువీకరిం చారు. ప్రజల సమస్యలు, అభిప్రాయాలను సైతం యాప్‌లో నమోదు చేస్తున్నారు. కోటి ఇళ్ల మైలురాయి కార్యకర్తల శ్రమ, అంకితభావానికి ప్రతీక అని టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**ముద్ర, హైదరాబాద్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ మాదాపూర్ విలేజ్‌లోని శ్రీ మల్లన్న దేవాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం అవతరించిన శ్రీకృష్ణ భగవానుడి జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.శ్రీకృష్ణుడి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేని చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, MD ఇబ్రహీం, ఐలేష్ యాదవ్, కిట్టు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో కాకి వల్ల రూ.18 లక్షల నష్టం




**ముద్ర,కరీంనగర్ :** కరీంనగర్‌లోని విద్యుత్తు కార్యాలయం సమీపంలో విశ్వ బేకరీలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి రూ.18 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని బేకరీ నిర్వాహకులు తెలిపారు. 11 కేవీ తీగకు కాకి తగలడంతో న్యూట్రల్ వైర్ తెగిపోయింది. అదే 11 కేవీ నుంచి బేకరీకి వెళ్లే విద్యుత్ వైరు సప్లై ఉండగా షార్ట్ సర్క్యూట్ కావడంతో బేకరీ పెద్ద మొత్తంలో అగ్నికి ఆహుతైంది. రూ.18 లక్షల మేర నష్టం వాటిని నిర్వాహకులు తెలిపారు. ఉదయము ఎనిమిది గంటలకు ప్రమాదం జరగడంతో పెను ప్రమాదం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు.

## కేశనపల్లి కెనాల్ లో మృతదేహం లభ్యం

**ముద్ర న్యూస్ మంథని :** ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామ సమీపంలో కెనాల్ కాల్వలో ఓ యువకుడి మృతదేహం లభ్యమైన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన బండ సాయిరాం (21) మృతదేహంగా పోలీసులు గుర్తించారు. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. సాయిరాం మూడు రోజుల క్రితం ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో ఉన్న బంధువుల ఇంటికి వచ్చాడు. అక్కడి నుంచి ద్విచక్ర వాహనంపై ఖమ్మంపల్లి గ్రామంలోని మరో బంధువుల ఇంటికి వెళ్లేందుకు బయలుదేరాడు.ఈ క్రమంలో కేశనపల్లి గ్రామ సమీపంలోని కెనాల్ కాల్వలో ప్రమాదవశాత్తు పడిపోయి గల్లంతైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేశనపల్లి గ్రామ సమీపంలోని కెనాల్ కాల్వలో శుక్రవారం పొలం పనులకు వచ్చిన కూలీలకు దుర్వాసన రావడంతో వెళ్లి చూడగా మృతదేహం తేలడంతో స్థానికులు పోలీసులకు సమాచారమందించారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**ముద్ర, కరీంనగర్ :** నగరంలోని పలు దేవాలయాల్లో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. సాయినగర్ సుందర్ సత్సంగ్ మురళీ కృష్ణ మందిరం, అశోక్ నగర్ మలయాళ సద్గురు గీతామందిరాల్లో కృష్ణునికి ఫలపంచామృతాభిషేకాలు, విశేషాలంకరణలతోపాటు పూజలు చేశారు. తమ చిన్నారులను కృష్ణుడు, రాధా, గోపికల వేషాధారణలో చూసుకొని మురిసిపోయారు. చిన్నారుల సందడితో ఆ మందిరాలు కళకళలాడాయి. సాయంత్రం చిన్నారులతో రెండు మందిరాల ఉత్సవ కమిటీలు శోభాయాత్ర నిర్వహించారు. భజనలు, కోలాటాలు, నృత్యాలతో పుర వీధుల్లో తిరిగారు. సుందర్ సత్సంగ్ ట్రస్ట్ శోభాయాత్రలో మేయర్ కోలగాని శ్రీనివాస్ పాల్గొని, కోలాట నృత్యాలు, భజనలు చేశారు. స్వామికి 108 ప్రసాదాల నివేదించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాలు నిర్వహించారు. గీతా భక్త సమాజం భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు బొడ్ల కృష్ణ, కార్యదర్శి ఇ. సురేందర్ రావు, కోశాధికారి ఆర్.వసంతం, అర్చకులు మంగళంపల్లి శ్రీనివాస శర్మ, విష్ణుమూర్తి పాల్గొన్నారు.



## ఓదెలు కుమార్‌కు జాతీయ స్థాయి అవార్డు



**ముద్ర, చిగురుమామిడి :** చిగురు మామిడి మండలం ఇందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన భాషబత్తిని ఓదెలు కుమార్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. సెప్టెంబర్ 5 న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరిం చుకొని జాతీయస్థాయిలో ఎన్వీ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్రం (తెలంగాణ–ఆంధ్ర ప్రదేశ్ )లో విద్యా రంగంలో విశిష్ట సేవలు చేసిన ఉపాధ్యాయు లకు సన్మాన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుండి భాషబత్తిని ఓదెలు కుమార్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. ఓదెలు కుమార్ స్టేట్ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణలు చేస్తూ ప్రయోగాల ద్వారా పాఠ్యాంశాలను విద్యార్థులకు చైతన్యవంతులను చేస్తున్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ సన్మానం ఈనెల 6 న (ఆదివారం) నెల్లూరు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ లీలా కృష్ణ మోహన్ ఆహ్వానం పంపినట్లు ఓదెలు కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి విశ్రాంతి ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం, మంగళ గిరి విద్యాధికారి శ్రీ బాబు పాల్గొంటారని తెలిపారు. ఈ అవార్డు ఎంపిక పట్ల మండల విద్యాధికారి జయప్రద, ఇందుర్తి, రేకొండ గ్రామాల సర్పంచ్లు సర్పంచ్ చింతపూల నరేందర్,ఆల్లెపు సంపత్, ఉపసర్పంచ్ అనిల్ కుమార్, సింగల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి, జేఏఓ చాడ కవిత, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కాగా ఓదెలు కుమార్ స్వగ్రామం చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో జాతీయస్థాయి అవార్డు ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్ వేయి రోజుల పాలన అంతా మోసమే



**ముద్ర న్యూస్, ధర్మపురి :** సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసపూరిత పాలన సాగిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. కేటీఆర్ పిలుపు మేరకు ధర్మారం మండల కేంద్రంలో మహిళలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ కరీంనగర్–రాయపట్నం రహదారిపై నిర్వహించిన 'వంటావార్పు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.మహిళలకు నెలకు రూ.2,500 భృతి, తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఈశ్వర్ ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో అమలైన రైతుబంధు, దళితబంధు, బీసీ బంధు, కేసీఆర్ కిట్ వంటి పథకాలను నిర్వీర్యం చేశారని విమర్శించారు.

ధర్మపురి నియోజకవర్గంలో మంత్రి లక్ష్మణ్‌కుమార్ మూడేళ్లలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని, ప్రజలు తగిన సమయంలో ఆ పార్టీకి బుద్ధి చెబుతారని ఈశ్వర్ అన్నారు. అనంతరం రోడ్డుపక్కన నిర్వహించిన వంటావార్పులో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇస్కాన్ టెంపుల్‌లో చల్మెడ ప్రత్యేక పూజలు

**ముద్ర న్యూస్ , వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని ఆరెపల్లి వద్ద ఇస్కాన్ టెంపుల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శుక్రవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకృష్ణుని ఆశీస్సులు, కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు.శ్రీకృష్ణుని బోధనలతో మీకు మనోధైర్యం లభించాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే ధైర్యాన్ని పొందాలని ఆకాంక్షిస్తూ అందరికీ శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలతో తదితరులు పాల్గొన్నారు.



## ఐఫోన్ కోసం గంజాయి స్మగ్లింగ్.. ప్రియురాలితో కలిసి పట్టుబడ్డ యువకుడు

**ముద్ర, కరీంనగర్ :** ప్రియురాలి పుట్టినరోజుకు ఖరీదైన ఐఫోన్ బహుమతిగా ఇవ్వాలనుకున్న ఓ యువకుడు.. డబ్బు కోసం గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడి పోలీసులకు పట్టుబడ్డాడు. ప్రియురాలు హేమలత (20)తో కలిసి ఒడిశా నుంచి బైక్‌పై గంజాయి తరలిస్తుండగా ఖమ్మం జిల్లా వైరా క్రాస్‌రోడ్డు వద్ద ఈగల్ ఫోర్స్, స్థానిక పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మిత్ర చైతన్య (21) పట్టుబడ్డాడు.పోలీసుల వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లాకు చెందిన చైతన్య, హేమలత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. హేమలత పుట్టినరోజు సందర్భంగా ఐఫోన్ కొనివ్వాలని భావించిన చైతన్య, డబ్బు కోసం అక్రమ మార్గాన్ని ఎంచుకున్నాడు. ఇద్దరూ ఒడిశాలోని పడుపుల ప్రాంతానికి వెళ్లి ఐదు రోజులపాటు అక్కడ ఉండి, భగవాన్ హంతాల్ వద్ద రూ.16 వేలకు 12 కిలోల గంజాయి కొనుగోలు చేశారు. దాన్ని హైదరాబాద్‌లో శశి, నాగూర్‌కు సుమారు రూ.6 లక్షలకు విక్రయించేందుకు ఒప్పందం చేసుకు న్నారు. గంజాయిని బైక్‌పై తరలిస్తుండగా వైరా వద్ద పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో చైతన్య వేగం పెంచాడు. బైక్ అదుపు తప్పి కిందపడటంతో ఎస్సై రామారావుతో పాటు చైతన్య, హేమలత స్వల్పంగా గాయపడ్డారు. అనంతరం వారి వద్ద నుంచి 12 కిలోల ఎండు గంజాయి, బైక్, నాలుగు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చైతన్యపై గతంలోనే పెద్దపల్లి, ఉప్పల్, మేడ్చల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో మూడు ఎన్‌డీపీఎస్ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఏప్రిల్ 30న జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన అతను మళ్లీ ఇదే నేరానికి పాల్పడ్డాడని వెల్లడించారు. గంజాయి కొనుగోలుకు సహకరించిన భగవాన్ హంతాల్‌తో పాటు హైదరాబాద్‌లో కొనుగోలు చేయాల్సిన శశి, నాగూర్ పరారీలో ఉన్నారు.



## అమెరికన్ క్రీడా వ్యవస్థపై ఉన్నతస్థాయి సదస్సు

**నిర్వహించిన యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ**
**క్రీడా విద్య, పరిశోధన, పాలన రంగాల్లో అంతర్జాతీయ జ్ఞాన మార్పిడికి ప్రాధాన్యం**

**ముద్ర, హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోని యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (YIPESU) గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో "అమెరికన్ స్పోర్ట్స్ ఎకోసిస్టమ్" అంశంపై ఉన్నతస్థాయి పబ్లిక్ లెక్చర్, ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అమెరికా జాతీయ కాలేజియేట్ అథ్లెటిక్ అసోసియేషన్ (NCAA) మాజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (పాలసీ అండ్ గవర్నెన్స్) శ్రీ కెవిన్ లెన్నన్ పాల్గొని అమెరికా కాలేజియేట్ క్రీడా వ్యవస్థ, క్రీడా పాలన, అథ్లెట్ అభివృద్ధి, స్కాలర్‌షిప్‌లు, క్రీడా–విద్య సమతుల్యత, క్రీడా శాస్త్రం, హై–పర్ఫార్మెన్స్ స్పోర్ట్స్ తదితర అంశాలపై తన అనుభవాలను పంచుకున్నారు.భారత్–అమెరికా క్రీడా వ్యవస్థల మధ్య జ్ఞాన మార్పిడిలో భాగంగా విశ్వవిద్యాలయ క్రీడల నిర్మాణం, ప్రతిభా గుర్తింపు, కోచింగ్, పరిశోధన, క్రీడా సాంకేతికత, క్రీడాకారుల సంక్షేమం, వాణిజ్య భాగస్వామ్యాలు మరియు అంతర్జాతీయ ఉత్తమ విధానాలపై విస్తృతంగా చర్చించారు.

ప్రపంచ స్థాయి, క్రీడాకారుల కేంద్రిత క్రీడా విద్యా వ్యవస్థను తెలంగాణలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ భాగస్వామ్యాలు, అధ్యాపకులు–విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు, ఉమ్మడి పరిశోధన, కోచ్‌ల శిక్షణ, క్రీడా శాస్త్రం, సాంకేతికత మరియు ఆవిష్కరణలకు sports university ప్రాధాన్యం ఇస్తోందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి వైపెసు వైస్ చాన్సలర్ డాక్టర్ కిశోర్ గోపీనాథన్ అధ్యక్షత వహించగా, అమెరికా కాన్సులేట్ జనరల్ హైదరాబాద్ ప్రతినిధులు శ్రీమతి ఎమీలియా స్మిత్, శ్రీ టి. సెంథిల్ కుమార్, మాజీ ప్రభుత్వ సలహాదారు ప్రొఫెసర్ చిన్నప్ప రెడ్డి, , ఓఎస్‌డీ డాక్టర్ కె. నరసయ్య, క్రీడా నిపుణులు, విద్యావేత్తలు, క్రీడాకారులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

క్రీడలు విద్య, పరిశోధన, సాంకేతికత, ఆరోగ్యం, ఉపాధి మరియు మానవ వనరుల అభివృద్ధితో అనుసంధానమైన సమగ్ర వ్యవస్థగా మారుతున్న నేపథ్యంలో ప్రపంచ ఉత్తమ విధానాలను తెలంగాణ క్రీడా రంగ అభివృద్ధికి అనుసంధానించేందుకు వైపెసు కట్టుబడి ఉందని కార్యక్రమంలో పేర్కొన్నారు.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 05.09.2026
www.mudranews.in | @mudranews



**గోజీ బెర్రీలు:**
పోషకాహారంగా ఉపయోగకరం – చిన్నగా కనిపించినా గోజీ బెర్రీల్లో పలు ముఖ్యమైన పోషకాలు, ఖనిజాలు, అమైనో ఆమ్లాలు ఉంటాయి.



## అలరించిన తిరువీధి ఉత్సవం



ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ కృష్ణ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం ఆలయంలోని దశ భుజ శ్రీ మదన వేణుగోపాల స్వామి వారికి, పద్మావతి అమ్మవారికి నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. అమ్మవారిని పట్టు చీరతో దివ్యాభరణాలతో పుష్ప మాలికలతో అలంకరించి అష్టలక్ష్మి మంటపంలోకొలువుదీర్చారు. అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి హావనం నిర్వహించారు. సాయంత్రం శ్రీ పద్మావతి అమ్మవారి కి విశేషంగా సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు నిర్వహించారు. - ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి

## అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?

### మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకుల సవాల్



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** "చెట్టు నడుగు.. పుట్టనడుగు.. సీసీ రోడ్డు నడుగు.. కరెంట్ పోలునడుగు" అంటూ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై భువనగిరి కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, మాజీ చైర్మన్లు బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ రాత్రి డైలాగులు రాసుకుని.. పొద్దున్నే సినిమా డైలాగులు కొడితే ప్రజలు నమ్మరని, అభివృద్ధి చేసింది ఎవరో ప్రజలే చెబుతారని అన్నారు. పైళ్ల శేఖర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కాకముందే అర్బన్ కాలనీలో కాంగ్రెస్ నాయకత్వంలో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు జరిగాయని గుర్తుచేస్తూ.. ఇతరులు చేసిన పనులకు కూడా తమ పేర్లు తగిలించుకుని ప్రచారం చేసుకోవడం సరికాదని విమర్శించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు జాలిగం విగ్నేష్, ఎండి లైక్ అహ్మద్, పోలిశెట్టి అనిల్ కుమార్, నాయకులు ఎండి మజార్, మహ్మద్ బబ్లు, మండల పార్టీ అధ్యక్షుడు వెల్లంల జంగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు





**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి:** భువనగిరి పట్టణంలోని ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణుని, రాధాదేవి వేషధారణలో చేసిన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల ఆకట్టుకునే వేషధారణను చూసి భక్తులు, స్థానికులు మురిసిపోయారు.ఈ కార్యక్రమంలోపట్టణ ప్రముఖులు, ఇస్కాన్ సంస్థ నిర్వాహకులు, పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

**ముద్ర, తుంగతుర్తి:** మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులను శ్రీకృష్ణుని అలాగే గోపికమ్మల వేషధారణలతో అలంకరించి చక్కటి ప్రదర్శనలు ఇప్పించారు. కొన్ని గ్రామాల్లోని దేవాలయాలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టారు. కృష్ణాష్టమి వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులవ్వాలి

### మంత్రి సీతక్క



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 4 :** మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా స్వతంత్రంగా జీవిస్తూ, ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులుగా మారాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సత్తుపల్లిలోని ఎం.ఆర్. గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 'ఇందిర మహిళాశక్తి సదస్సు'లో మంత్రి పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ముఖ్యమంత్రి సంకల్పమని తెలిపారు. మహిళలు కేవలం పొదుపు, రుణాలకే పరిమితం కాకుండా టిఫిన్ సెంటర్లు, క్యాంటీన్లు, డెయిరీ, పౌల్ట్రీ, సోలార్, కుట్టు యూనిట్లు, అటవీ ఉత్పత్తుల ఆధారిత వ్యాపార రంగాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, రుణ బీమా, ప్రమాద బీమా సౌకర్యాలతో పాటు సమావేశాల నిర్వహణకు వీవో భవనాలను నిర్మిస్తున్నామని చెప్పారు. మహిళల భద్రత, గౌరవం కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేర్లపై మంజూరు చేయడం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టిఎస్ , సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి , మున్సిపల్ చైర్‌పర్సన్ రెహ్మాన్ బేగం, కల్లూరు ఏసీపీ వసుంధర పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

### సూర్యాపేట ఎస్పీ నరసింహ

**ముద్ర, సూర్యాపేట, సెప్టెంబరు 4:** జిల్లాలో నమోదవుతున్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, అట్రాసిటీ కేసులు, సెంటర్ కంప్లైంట్ సెల్ ఫిర్యాదులు, 30 రోజుల్లో ఛార్జిషీట్ దాఖలు, పోక్సో కేసుల దర్యాప్తు తదితర అంశాలను ఎస్పీ సమీక్షించారు.ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించాలని సూచించారు. దర్యాప్తులో జాప్యం లేకుండా నిర్దేశిత సమయంలో కేసులను పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. కేసుల డాక్యుమెంటేషన్, కోర్టు విచారణకు అవసరమైన సమన్వయంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.పోక్సో కేసులకు ప్రాధాన్యతపోక్సో కేసుల దర్యాప్తును అత్యంత ప్రాధాన్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన నిబంధనలను పాటిస్తూ సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిర్ణీత సమయంలో ఛార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశించారు.వినాయక చవితికి పటిష్ఠ భద్రతరానున్న వినాయక చవితి, విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు ప్రణాళికతో భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. ముఖ్య పట్టణాల్లో ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జన ప్రదేశాల గుర్తింపు, పోలీస్ బందోబస్తు, రూట్ మ్యాప్, పార్కింగ్, ప్రజల రాకపోకలకు సంబంధించిన సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.వినాయక మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలని, మండపాల వద్ద విద్యుత్ భద్రత, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి పౌరుడికి పోలీసు సేవలు అందుబాటులో ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, పోలీస్ టెక్నాలజీ, కమ్యూనికేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వచ్చే శ్రీరామనవమి నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 4:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కొనసాగుతున్న బృహత్తర అభివృద్ధి, పునఃనిర్మాణ పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండు రోజుల పర్యటనలో భాగంగా స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ పరిసరాల్లో జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు.చిత్రకూట మండపం, గోశాల, అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్, శివాలయ మార్గం, మాడవీధులు, ఉత్తర ద్వార ప్రాంతాలను పరిశీలించారు. గోశాల ప్రాంగణంలో రాజగోపురం, శిల్ప నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం దివ్యక్షేత్ర అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీరామనవమి రోజున శంకుస్థాపన చేశారని తెలిపారు. తొలి విడతగా కేటాయించిన రూ.276 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు.డిసెంబరులో జరిగే ముక్కోటి ఉత్సవాల నాటికి ఉత్తర ద్వారం పనులు పూర్తి చేయాలని, వచ్చే ఏడాది ఏప్రిల్‌లో జరిగే శ్రీరామనవమి నాటికి అన్ని అభివృద్ధి పనులను పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాల నాటికి గోదావరి తీరంలోని ఘాట్ల నిర్మాణాలను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు.మంత్రికి కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, ఐటీడీఏ పీఓ రాహుల్, ఆలయ ఈఓ దామోదర్ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు మంత్రికి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం చేశారు.

### పెళ్లి విందులో నేతల సరదా ముచ్చట్లు

రాజకీయంగా ఎవరికి వారు తమదైన శైలిలో వ్యవహరిస్తున్న నేతలు ఓ శుభ కార్యంలో మాత్రం ఆప్యాయంగా కలుసుకుని సరదాగా ముచ్చటించారు. ఖమ్మం శివార్లలో జరిగిన ఓ వివాహ వేడుకకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. వేడుకలో ఇద్దరూ ఎదురుపడగానే పొంగులేటి ఆప్యాయంగా పలకరించగా, రాజగోపాల్‌రెడ్డి కూడా చిరునవ్వుతో స్పందించారు. తమ గన్‌మెన్ కనకయ్య ఇంట్లో శుభకార్యం కావడంతో ఎంత దూరమైనా రావాల్సిందేనని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఇద్దరూ కలిసి భోజనానికి వెళ్లి పక్కపక్కనే కూర్చుని కాసేపు సరదాగా ముచ్చటించారు. మునుగోడు నుంచి తన వెంట వచ్చిన ముఖ్య నాయకులను రాజగోపాల్‌రెడ్డి మంత్రికి పరిచయం చేశారు. దీంతో అక్కడ నవ్వులు వెల్లివిరిశాయి. రాజకీయాల్లో విమర్శలు, విభేదాలు సహజమే అయినా.. శుభకార్యాల్లో మాత్రం నేతల మధ్య స్నేహపూర్వక వాతావరణం కనిపించడం ఆసక్తికరంగా మారింది.

## ఘనంగా కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 133వ జయంతి వేడుకలు



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** హైదరాబాద్ తొలి మేయర్, ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 133వ జయంతి వేడుకలను భువనగిరి పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు కుక్కదూగ సోమయ్య, కొలుపుల వివేకానంద, దిడ్డికాడి వేంకటేశ్‌లు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, హైదరాబాద్ మాజీ మేయర్ ( రచయిత, పాత్రికేయుడు, ముదిరాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు కురివి కృష్ణ ముదిరాజ్ లతో పాటు బహుజనుల అభివృద్ధికి ఆయన జీవితాన్ని అంకితం చేశారన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించి చెరగని ముద్ర వేశారని కొనియాడారు. బహుజనులందరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. నాయకులు తుపాకుల శ్రీనివాస్, గోర్రెం కల శ్రీనివాస్, గంటేపాక జంగయ్య, జంగిటి రవీందర్, కుశంగల నరసింహ, అందే నరసింహ, అందే విజయ్, బరిగే శంకర్ పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడిగా అవిశెట్టి మధు



**ముద్ర, మోత్కూర్:** మోత్కూరు పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో మోత్కూర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసానిపల్లి సందీప్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మోత్కూర్ యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడిగా అవిశెట్టి మధు ను నియమించి మధుకు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అవిశెట్టి మధు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడిగా నియమించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి మోత్కూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న గౌడ్, మెంట రమణ నాగేష్,కురుమిళ్ళ ప్రమీల రాములు మార్కెట్ డైరెక్టర్ ఎండి సమిరుద్దీన్ మండల ప్రధాన కార్యదర్శి బుషిపాక రమేష్ మండల నాయకులు తండ సత్తయ్య,దుర్గయ్య ఎన్ ఎస్ యు ఐమండల అధ్యక్షుడు నిమ్మల శ్రీను యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలకుంట్ల శ్రీను పాల్గొన్నారు.

## కొండా సురేఖను భర్తరఫ్ చేయడం బీసీలను అవమాన పర్చడమే



**ముద్ర, మోత్కూర్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పద్మశాలి ముద్దుబిడ్డ కొండా సురేఖను రాజకీయంగా ఎదగనివ్వకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేశారని బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య ఆరోపించారు. శుక్రవారం మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలపైగా ఎంపీటీసీ నుంచి ఎమ్మెల్యే, మంత్రి దాకా అంచెలంచెలుగా ఎదిగారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంతో పాటు చట్టసభలలో సముచిత స్థానం కల్పిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావోస్తున్న రిజర్వేషన్ కల్పించపోవడంతో పాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రి సురేఖను రాష్ట్ర క్యాబినెట్ నుంచి అక్రమంగా తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సురేఖ భర్తరఫ్ చేయడం చూస్తుంటే ఇది బీసీ సామాజిక వర్గాన్ని అవమాన పర్చడమేనని అన్నారు. త్వరలో నియమించే మంత్రి పున:ర్విస్తరణలో బీసీలకు సముచితం స్థానం కల్పించాలని నర్సయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, మండల నాయకులు జె ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న 'ఛలో హైదరాబాద్'



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబర్ 4 :** ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న హైదరాబాద్‌లో నిర్వహించే 'హక్కుల సాధన సభ'ను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం పిలుపునిచ్చింది. కృషిభవన్‌లో జిల్లా అధ్యక్షుడు పరిశ పుల్లయ్య అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వేమిరెడ్డి ఏసుపాదం, జిల్లా అధ్యక్షుడు పరిశ పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వం వెంటనే పిఆర్సి, డిఏలను ప్రకటించాలని, ఉద్యోగ విరమణ బకాయిలను సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులను సక్రమంగా అమలు చేయాలని, పెన్షనర్ల కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటుతో పాటు ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు. సమస్యలు తీరేవరకు జేఏసీ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు, పి. సత్యనారాయణ, కె. శరత్ బాబు, బి. కృష్ణకుమారి, బి. రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో నేటి నుంచి సీఐటీయూ రాష్ట్ర కమిటీ సమావేశాలు



**ముద్ర, యాదగిరిగుట్ట :** నేడు,రేపు యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఫంక్షన్ హాల్ లో జరిగే సి ఐ టి యు రాష్ట్ర కమిటీ సమావేశాల ఏర్పాట్లను సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమావేశాల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ సిస శ్రీను, జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు, హమాలీ యూనియన్ అధ్యక్షులు చుక్కల వెంకటయ్య, నాయకులు నగేష్, మధు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
శనివారం 05.09.2026
www.mudranews.in | @mudranews



**గోజీ బెర్రీలు:** మితంగా తీసుకోవాలి. ఆరోగ్య ప్రయోజనాల కోసం గోజీ బెర్రీలను ఆహారంలో చేర్చుకోవచ్చు. అయితే ఎక్కువ మోతాదులో కాకుండా పరిమితంగానే తీసుకోవడం మంచిది.



# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు





### చిన్నారులతో కలిసి కోలాటం ఆడిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ

**ముద్ర ప్రతినిధి, మెదక్:** జిల్లాలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రం మెదక్ పట్టణంతోపాటు మండల కేంద్రాలు గ్రామాలలో సైతం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, వివిధ కార్యక్రమాలు, ఉట్లు కొట్టడం నిర్వహించారు. మెదక్–చేగుంట రహదారిలోని చిన్న శంకరంపేట మండల కేంద్రం సమీపంలో గల శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం గుట్ట వద్ద శ్రీకృష్ణ ధ్యాన మందిర్ శ్రీ గోకులంలో శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలను ఘనంగా జరిపారు. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల నృత్యాలను పద్మ దేవేందర్‌రెడ్డి ఆసక్తిగా తిలకించి వారిని అభినందించారు. చిన్నారులతో కలిసి ఉత్సాహంగా కోలాటం ఆడారు. పద్మ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు అందించిన సందేశాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. చిన్నారులకు చిన్ననాటి నుంచే ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను అలవర్చాలని సూచించారు.. ఈకార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు పూలపల్లి యాదగిరి యాదవ్, నాయకులు లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏమా చంద్రం, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, శేరిపల్లి సర్పంచ్ సంతోష గోండస్వామి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ఆలూరి రవి, సునీల్, గోపాల్, నాయకులు చంద్రం, రాము యాదవ్, గడ్డమీద కృష్ణ గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.మెదక్ వేణుగోపాల స్వామి ఆలయంలోమెదక్ పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు. ఆలయ పూజారి శంకర్ శర్మ, వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు పనిముక్కల మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు, కార్యవర్గ సభ్యుడు అల్లం మధు, సీనియర్ నాయకులు ప్రభాకర్, సత్యం యాదవ్, మెదక్ టౌన్ బిజెపి ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై వంట వార్పుతో నిరసన



**ముద్ర, దేవరకొండ:** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ శ్రేణులు చేపడుతున్న వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు.గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రమావత్ రవీంద్ర కుమార్ హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మహిళలే తగిన బుద్ధి చెబుతారని, ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని మహిళలు వ్యతిరేకించడం ఖాయమని రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా ప్రవీణ్ రెడ్డి, కేతావత్ భీల్యా నాయక్, వడ్త్య రమేష్ నాయక్, నేనావత్ కిషన్ నాయక్, టీవీఎన్ రెడ్డి, దస్రు నాయక్, కేసాని లింగారెడ్డి, రేటినేని వెంకటేశ్వర్ రావు, ముత్యాల సర్వయ్య, రాజనేని వెంకటేశ్వర్ రావు, వల్లపు రెడ్డి, రామావత్ తులసిరామ్ నాయక్, కౌన్సిలర్స్, సర్పంచులు, మాజీ సర్పంచులు, అన్ని మండలాల అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, మహిళా శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కారేపల్లిలో..**

**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 4 :** ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యంకాని అబద్దపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ హెచ్చరించారు. కారేపల్లిలో కాంగ్రెస్ వైఫల్యాలపై నిర్వహించిన 'వంటా–వార్పు' నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో రైతులు, పేదలు, మహిళలు సంక్షేమ ఫలాలు అందుకుంటే, నేడు రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలు గోసపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.15 వేల రైతుభరోసా, తులం బంగారం, రూ.2500 పెన్షన్, నిరుద్యోగ భృతి వంటి హామీలను కాంగ్రెస్ గాలికొదిలేసిందని విమర్శించారు. ప్రాజెక్టుల నిర్వహణను పక్కనబెట్టి, స్థానిక అభివృద్ధి నిధులను నిలిపివేసి భూములు అమ్ముకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రం మళ్లీ ప్రగతి పథంలో నడవాలంటే కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. అనంతరం ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం కోట మైసమ్మ గుడి వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలోనూ ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, గుండాల కృష్ణ, లకావత్ గిరిబాబు, ఉన్నం వీరేందర్, ముత్యాల సత్యనారాయణ, రావూరి శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.







**ఖమ్మంలో..**

ఖమ్మం పాత ధర్నా చౌక్ వద్ద మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ 'వంటా వార్పు' నిరసన నిర్వహించాయి. నాయకులు పగడాల నాగరాజు, భీరెడ్డి నాగచంద్ర రెడ్డి, కర్నాటి కృష్ణ, బచ్చు విజయ్ కుమార్, ఖమర్, మక్బుల్, కూరాకుల వలరాజు, జ్యోతిరెడ్డి, పల్లా రోజులీనా, పగడాల శ్రీవిద్య, బిక్కసాని ప్రశాంతి, లక్ష్మి, జస్వంత్, మాటేటి అరుణ నాగేశ్వరరావు, తోట రామారావు, బత్తుల మురళి, లక్ష్మి ప్రసన్న, షకీనా పాల్గొన్నారు.

## డాక్టర్ శ్రీదేవి సందకు ఇంటర్నేషనల్ అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డు



**ముద్ర, మోత్కూర్:** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రదానం చేయబడే ఐ 20ఆర్ గ్లోబల్ ఎడ్యు–కాన్క్లేవ్ అవార్డ్స్ 2026 కు మోత్కూరు కు చెందిన, హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ లో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ శ్రీదేవి సంద ఎంపికయింది.ఇంటర్నేషనల్ అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డు 2026 గా అందజేస్తారని ఆమె శుక్రవారం విలేకరులకు తెలిపారు.ఈ అవార్డులను, భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (రిజిస్ట్రేషన్ నెం. ఉదయం పిబి–20–0002405) వద్ద నమోదైన ఒక ఎమ్మెస్ ఎంఈ అయిన ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్గనైజ్డ్ రీసెర్చ్ (ఐ 20ఆర్) ఏర్పాటు చేసింది. ఏపీఐ, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ కోసం అకడమిక్ పరిశోధన కార్యక్రమాలను ప్రోత్సహించడంలో భాగంగా తనకు అవార్డును ప్రకటించిందని ఆమె తెలిపారు. ఈ విభాగంలో తను విద్యార్థులను తీర్చిదిద్దుచుండటంతో తన ప్రతిభను గుర్తించి, తనకు ఈ అవార్డును ఇవ్వనున్నారని శ్రీదేవి వివరించారు.

## అంకితభావంతో పనిచేస్తే పార్టీలో అత్యున్నత పదవులు



**ముద్ర, హైదరాబాద్, సెప్టెంబర్ 4:** పార్టీలో అంకితభావంతో, నిబద్ధతతో పనిచేస్తే తప్పకుండా గౌరవం, గుర్తింపు లభిస్తాయని బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ జూటూరు కీర్తిరెడ్డి అన్నారు. బీజేపీ ఆల్స్ సెల్స్ జాయింట్ కోఆర్డినేటర్‌గా నియమితులైన విష్ణువర్ధన్ రెడ్డి ఆత్మీయ సన్మాన సభ శుక్రవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని పార్క్ హయత్‌లో ఘనంగా నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, ఎంపీ ఈటల రాజేందర్‌తో పాటు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జూటూరు కీర్తిరెడ్డి కూడా పాల్గొని విష్ణువర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపి మాట్లాడుతూ బీజేపీలో అంకితభావంతో పనిచేస్తే అత్యున్నత స్థాయికి ఎదగవచ్చని విష్ణువర్ధన్ రెడ్డి ప్రస్థానం నిరూపిస్తోందన్నారు. పార్టీ సిద్ధాంతాలను నమ్మి, క్రమశిక్షణతో పనిచేస్తున్న తమలాంటి యువ నాయకుల కు విష్ణువర్ధన్ రెడ్డి ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. పార్టీ కోసం నిరంతరం పనిచేసే కార్యకర్తలు, నాయకులకు బీజేపీలో తగిన గుర్తింపు లభిస్తుందని కీర్తిరెడ్డి అన్నారు. విష్ణువర్ధన్ రెడ్డికి లభించిన ఈ బాధ్యత పార్టీపై ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. యువత పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరింత చురుకుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## దమ్ముంటే చర్చకు రావాలి



**ముద్ర ప్రతినిధి, తాండూర్ :** బి ఆర్ ఎస్ పాలనలో తాండూర్ లో అవినీతి, సెటిల్మెంట్లు కమీషన్ల పాలన కొనసాగిందని వాటిని రుజువు చేసేందుకు ఆధారాలతో సహా నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని దమ్ముంటే చర్చకు బీఆర్ఎస్ నాయకులు రావాలని తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ సవాల్ విసిరారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేసిన అవినీతి ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తాండూరు పట్టణ అధ్యక్షులు బాతుల నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, వైస్ చైర్మన్ కాసిం, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, కౌన్సిలర్ ఎల్లప్ప విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పట్టణ అధ్యక్షులు బాతుల నాగరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, వైస్ చైర్మన్ కాసిం కౌన్సిలర్ దివిటి ఎల్లప్ప, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## 52 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు నేడు సత్కారం



**ముద్ర ప్రతినిధి, మెదక్:** గురుపూజోత్సవము పురస్కరించుకొని మెదక్ జిల్లాలో 52 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు. విభాగాల వారీగా గెజిటెడ్ హెచ్ఎం 2, పిఎస్ హెచ్ఎం ఒకటి 1, తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, ఫిజిక్స్, బయోసైన్స్, సోషల్ స్కూల్ అసిస్టెంట్ 18, ఎస్జిటి 24, ఎస్ఓ 1, పిజిటి 1, టిడిపి 1, సిఆర్టి 1, ఐఇఆర్పి 1 చొప్పున ఎంపిక చేసినట్లు డీఈఓ వివరించారు.నేడు సత్కారంగురుపూజోత్సవమును పురస్కరించుకొని ఈనెల 5న మెదక్ కలెక్టరేట్ ఆడిటోరియంలో 10 గంటలకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి పురస్కారం, సన్మానించనున్నట్లు డిఈఓ రాజు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన వారందరు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

## అర్ధరాత్రి అదనపు ఎస్పీ ఆకస్మిక తనిఖీ



**ముద్ర ప్రతినిధి, మెదక్:** రాత్రి వేళల్లో పోలీసు సిబ్బంది నిర్వహిస్తున్న పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్, బీట్ డ్యూటీలను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ గురువారం అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో పర్యటించి విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరును పరిశీలించారు.ప్రధాన రహదారులు, కూడళ్లు, జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. అనుమానితుల వివరాలను ఫింగర్‌ప్రింట్ ఆధారిత పాపిలాన్ డివైస్ ద్వారా పరిశీలించాలని సూచించారు. వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కొత్తగా బస చేస్తున్న వారి వివరాలను పరిశీలించాలని సూచించారు. బీట్ సిబ్బంది తమ పరిధిలోని కాలనీలు, ప్రధాన కూడళ్లు, రహదారుల్లో విస్తృతంగా పర్యటిస్తూ నేరాల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. దొంగతనాలు, ఇతర ప్రాపర్టీ నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు చర్యలతో నేరాలను అరికట్టాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. విధుల్లో ఉన్న సిబ్బంది బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు చేపడుతోందని అదనపు ఎస్పీ తెలిపారు.

## ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలి




**ముద్ర, మోత్కూర్ :**మోత్కూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ మూడవ రాష్ట్ర మహాసభలు ఈనెల 8, 9, 10 తేదీలలో యాదగిరి గుట్టలో జరుగుతున్న మహాసభల సందర్భంగా మోత్కూర్ లో ప్రచార జాతాను యానాల దామోదర్ రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు సంవత్సరానికి కోటి ఉద్యోగాలు భర్తీ చేస్తానని నేటికీ 13 సంవత్సరాలు కావస్తున్న లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, కనీసం రిటైర్మెంట్ అయిన స్థానాలలో కూడా ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని ఇవ్వకుండా మాట దాటవేస్తున్నారని యువతను నిర్వీర్యం చేస్తున్నారని ,నిరుద్యోగులు ఉద్యోగాలు లేక రోడ్ల వెంట తిరుగుతున్నారని, ఉపాధి కోసం కార్పొరేషన్ల ద్వారా అవకాశాలు కల్పించాలని విద్యా వైద్యం ఉపాధి హక్కుల కోసం పోరాడాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తూ యువత సంఘటితమైతే సమాజం మారుతుందని వారు తెలుపుతూ ఈ నెల ఎనిమిదవ తేదీ నాడు యాదగిరిగుట్టలో జరుగు యువజన భారీ బహిరంగ సభను పార్టీలకతీతంగా యువజన సంఘాలు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మొగుల్ల శేఖర్ రెడ్డి మోత్కూరు మండలం ఏఐవైఎఫ్ అధ్యక్షుడు చిప్పలపల్లి ప్రశాంత్ ,ఎడ్ల ఆనంద్, జంగలింగం సిపిఐ మోత్కూర్ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ ,మండల సహాయ కార్యదర్శి పుల్కరం మల్లేష్, ప్రజానాట్యం మండలిజిల్లా అధ్యక్షుడు బుషిపాక నరసింహ, డిహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి జిట రాములు, ఎఐటియుసి మండల కార్యదర్శి తొంట తిరుపతి. పెండెం వెంకటేశ్వర్లు, గొలుసుల యాదగిరి, కడమంచి వీరస్వామి, తాడూరు లక్ష్మీ నరసయ్య, గంగాదేవి చంద్రయ్య. తదితరులు పాల్గొన్నారు

## 22-ఏ సమస్యపై రైతుల పక్షాన బీజేపీ పోరాటం




**ముద్ర, తుర్కపల్లి :** రైతుల భూముల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో మండల బీజేపీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో భూభారతి 22–ఏ సమస్యపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ 22–ఏ జాబితాలో ప్రైవేటు భూములు, ఇళ్ల స్థలాలు చేరడంతో రైతులు, పేదలు, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్నా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని విమర్శించారు. కష్టపడి సంపాదించుకున్న భూమిపై రైతుకే హక్కు లేకుండా చేసే పరిస్థితిని బీజేపీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.22–ఏ బాధిత రైతులు, భూయజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సెప్టెంబర్ 5న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే మహా దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతుల భూముల హక్కుల కోసం బీజేపీ చేస్తున్న పోరాటానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు నరేష్, జిల్లా కార్యదర్శి కోకొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ బానోతు శంకర్ నాయక్, రాష్ట్ర రైతు సెల్ కార్యవర్గ సభ్యుడు కందుకూరి చిన్న చలమయ్య, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యుడు చాంద్ పాషా, నాయకులు గోర్ల రామచంద్రం, గుండెబోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by Aliminati Indra Reddy Printed at M/s. Kakatiya Printers, 2-24-96/6, Plot No. 26 & 27, L.N. Colony, New IDA, Uppal, Hyderabad500039, Medchal Malkajgiri Dist., Telangana and Published from H. No. 7-32/B, Flat No. 202, Sri Sai Heights, Sri Sai Nagar, Street No. 8, Hasbiguda, Medchal Malkajgiri District, Hyderabad 500007, Editor: Y Narender Reddy, RNI. Reg. No. TELTEL/2013/50413. e mail: mudradaily@gmail.com, Cell 9949193555